నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 26, అక్టోబర్ 2023 | 16 పేజీలు


# యాదాద్రీశునికి వైభవంగా లక్షపుష్పార్చన




యాదగిరిగుట్ట ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహా స్వామి వారి ఆలయంలో బుధవారం ఎకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయ ముఖ మండపం నందు లక్ష పుష్పార్చన నిర్వహించిన ఆలయ అర్చకులు కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# బిసిలకు పెద్ద పీట

- అధికారంలోకి వస్తే బిసిలకు సిఎం పదవి
- బిసి గర్జన నిర్వహణకు సన్నాహాలు
- వరుస సభలపై దృష్టి సారించిన బిజెపి



ప్రభాతవార్త సూర్యాపేట : రాష్ట్రంలో బిసిల ప్రాబల్యాన్ని గుర్తించిన బిజెపి ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో బిసిలకు తగిన ప్రాధాన్యత కల్పించింది. కొంతకాలంగా బిసిలు రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకతీతంగా ఆయా పార్టీల అధిష్టానాలపై ఒత్తిడి తెస్తున్న సంగతి తెలిసిందే. 50 శాతంపైగా జనాభా కలిగి ఉన్న బిసిలకు ఎన్నికల్లో జనాభాకు అనుగుణంగా సీట్లు ఇవ్వకపోతే ఎన్నికల్లో సత్తా చూపుతామని నేతలు హెచ్చరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బిజెపి అధిష్టానం, బిసిలకు తగిన ప్రాధాన్యత కల్పించిన విషయం ప్రకటించిన మొదటి జాబితాను పరిశీలిస్తే అర్థమవుతంది. ఈనెల 21న రాష్ట్రంలో 52 మంది అభ్యర్థుల పేర్లు ఖరారు చేయగా 19 సీట్లు బిసిలు కేటాయించిన సంగతి తెలిసిందే. రెండవ జాబితాలో కూడా వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తూ సీట్లు కేటాయిస్తామని కేంద్ర ఎన్నికల కమిటి సభ్యులు పేర్కొన్నారు.

వివరాలు 2 పేజీలో...

## సూర్యాపేటలో జనగర్జన సభ

### 27న రానున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా



ప్రభాతవార్త, సూర్యాపేట

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 27న బిజెపి ఆధ్వర్యంలో జనగర్జన సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ముఖ్య అతిధిగా సభలో పాల్గొంటారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, నాయకులు సభ విజయవంతంపై దృష్టి సారించారు. సభాస్థలిని పరిశీలించి ఏర్పాట్లు ముమ్మరం చేశారు. లక్ష మందిని సభకు తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని సంకినేని వెంకటేశ ్వరరావు అన్నారు. బిఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్క తాను ముక్కలేనన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ చేస్తున్న విషపూరితమైన ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. సభ విజయవంతానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని సంకినేని పిలుపునిచ్చారు.

## నామినేషన్ల ప్రక్రియ నిబంధనపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి: కలెక్టర్



2లో...

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ: నామినేషన్ల ప్రక్రియ నిబంధనపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి కర్ణన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్ఓలు, ఏఆర్ఓలకు నామినేషన్‌ల ప్రక్రియపై శిక్షణా నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల ప్ర క్రియలో భాగంగా నవంబర్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. నామినేషన్లు స్వీకరించడానికి ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆర్ఓలు నోటిఫికేషన్ విడుదల చేసి, నామినేషన్లు స్వీకరిస్తారు.

తెలంగాణలో దుర్మార్గపు పాలన

## అంతమే లక్ష్యం

- కెసిఆర్ ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత
- బిజెపికి రాజీనామా చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి



16

## ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటే వేయాలి : జిల్లా కలెక్టర్



16

## సోషల్ మీడియాపై గట్టి నిఘా

బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

16లో..

# బిసిలకు పెద్ద పీట

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు బుధవారం ఢిల్లీలో కమిటి సభ్యులు రెండవ జాబితా ప్రకటనపై కసరత్తు సంగతి తెలిసిందే. ఒకటి, రెండు రోజులో్ల జాబితాను ప్రకటించనున్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేసే యోచనలో పార్టీ అధిష్టానం యోచిసు్తంది. ఇప్పటికే పలు పార్టీ పదవులు, ఎంపి, ఎమ్మెల్యేలుగా బిసిలు రాష్ట్రంలో పదవులు నిర్వహిస్తున్న సంగతీ తెలిసిందే. ఈ క్రమంలోనే బిసిలకు సిఎం పదవి కట్టబెడతామని ప్రచారం నిర వ్రహిస్తూ వారిని ఆకర్షించుకోవచ్చని పార్టీ అగ్రనేతలు నిర్ణయించుకున్నారు. పార్టీ అధిష్టానం వ్యూహాత మ్రకంగా వ ్యవహరి స్తుందనడంలో సందేహం లేదు. నవంబర్‌లో రాష్ర్ట్రంలో బిసి గర్జన కూడా నిర్వహించేందకు సన్నాహాలు చేస్తుంది. ప్రదానమంత్రి నరేంద్ర మోడీని బిసి గర్జ్జనకు ఆహ్వానించనున్నారు. ఈ గర్జన ద్వారా బిసిలందరినీ ఐక ్యం చేసి ఒక వేదికపైకి తీసుకొచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుంది. బిసి గర్జన పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. బిసి నినాదంతోనే ఎన్నికల్లో ముందుకు సాగేందుకు పార్టీ వ్యూహాలు రచించి అమలు చేసేందుకు కృషి చేస్తుంది. అందులో భాగంగానే బిసి ఓట్లు రాబట్టుకునేందుకు జనసేనతో బిజెపి పొత్తు పెట్టుకుంటున్నదనే ప్రచారం జరుగుతంది. ఆరు నుండి 10 సీట్లు జనసేనకు కేటాయించేందుకు అవికూడా ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ఇవ్వనున్నట్లు సమాచారం. దీంతో మరింత బిసిల మద్దతు కూడగట్టుకునే అవకాశం బిసిలకు కలుగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిజెపి కేవలం 4గరు అభ్యర్థులను మాత్రమే ఖరారు చేసింది. ఇంకా 8 మంది అభ్యర్థులను ఖరారు చేయాలి్స ఉండగా జనసేనతో పొత్తు కుదిరితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొన్ని సీట్లు ఆ పార్టీకి కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిసిలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో జనసేనకు సీట్లు కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికీ బిజెపి రాష్ట్రంలో వరుస సభలు నిర్వహిసు్తంది. ఈనెల 27న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, హైద్రాబాద్, సూర్యాపేటలో జరిగే జన గర్జన సభల్లో పాల్గొననున్నారు. ఆతర్వాత అసా ్సం, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులు, పలువురు కేంద్ర మం త్రులు కూడా రాష్ట్రంలో నిర్వహించే ఎన్నికల సభల్లో పాల్గొననున్నారు. అన్ని నియోజకవర్గాలలో సభలు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపేందుకు, అభ్యర్థులను గెలిపించుకునేందుకు చర్యలు చేపట్టారు.

### బిజెపికి రాజీనామా చేసిన రాజగోపాల్‌రెడ్డి..

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుదవారం రాజీనామా చేశారు. కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ఆయన ప్రకటించారు. 2018లో కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరారు. 2022 అక్టో్బర్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి తరపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. తిరిగి రాజగోపాల్‌రెడ్డి తన సొంత గూటికి చేరనున్నారు.

# కోవర్టు రాజకీయాలకు మాజీ ఎమ్మెల్యే చంద్రరావు,ఎంపీ ఉత్తమ్‌లు ప్రతినిధులు

## -కోదాడ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** కోవర్ట్ రాజకీయాలకు ప్రతినిధులు వేనేపల్లి చంద్రరావు ఉత్తంకుమార్ రెడ్డిలని కోదాడ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ధ్వజమెత్తారు. బుధవారం అనంతగిరి మండలం శాంతినగర్‌లోని శశిధర్ రడ్డి స్వగృహం నందు ఎన్నికల పరిశీలకులు తక్కెళ్లపల్లి రవీంద్రరావు, బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జి శశిధర్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 29న సీఎం కెసిఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోదాడ నియోజకవర్గంలో రాజకీయ వర్తమాన పరిస్థితులపై ఆయన ఘాటుగా స్పందించారు. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు కన్నతల్లి వంటి పార్టీకి ద్రోహం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్త చేశారు. నాడు అధికారంలో ఉండి ప్రజాధనాన్ని సూట్ కేసులు దుయ్యబట్టారు. కోదాడలో పేకాట క్లబ్బులు, మూడుముక్కల ఆట, మద్యం సిండికేట్, చేపల చెరువు, పిచ్చి సారా, లాడ్జి వ్యాపారాలు నడిపింది ఉత్తం కాదా అని మండిపడ్డారు. గత ఐదేళ్లలో కోదాడ నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉండి ఎంతో అభివృద్ధి చేశానన్నారు. దేశానికి ఆదర్శంగా ఉన్న ముఖ్యమంత్రి కేసిఆర్ పథకాలు గడగడపకు అందుతున్నాయి అన్నారు. పేదల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యభీమా ఉన్నథకం పేదలకు ఎంతో భరోసా అన్నారు. ప్రజలంతా సీఎం కేసిఆర్ వైపే ఉన్నారని ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ కొట్టి పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఎన్నికల పరిశీలకులు తక్కెళ్ళపల్లి రవీంద్రరావు మాట్లాడుతూ..అధికారానికి దూరమైన కొంతమంది స్థానిక శాసనసభ్యులై దుష్ప్రచారాలు చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక సర్వేలు కోదాడ నియోజకవర్గంలో చేయించి అన్ని సర్వేల్లో ప్రజల వెంట ఉన్న బీసీ నేత మల్లయ్య యాదవ్‌కు మంచిపేరు ఉందని గుర్తించి మళ్లీ టికెట్ ఇచ్చి ఆశీర్వాదించారన్నారు. పార్టీలో పదవులు పొంది అనుభవించి పార్టీని వీడిన వారిని ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. అసంతృప్తితో ఉన్న నాయకులకు సీఎం కేసిఆర్ తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తారని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో శశిధర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో విద్యాసంస్థలను అమ్ముకొని ఉద్యమాన్ని నిలబెట్టారన్నారు. అసంతృప్తి ఉన్న శశిధర్ రెడ్డితో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష లక్ష్మినారాయణను మంత్రి కేటిఆర్, కెసిఆర్‌లతో మాట్లాడించి పార్టీ మారకుండా వారు మనసు మార్చుకొని బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తూ గెలుపుకోసం కృషి చేస్తారని ప్రకటించారన్నారు. శశిధర్ రెడ్డికి సీఎం కెసిఆర్ మంత్రి కేటిఆర్‌ల వద్ద మంచి పేరు ఉంది అన్నారు. సీఎం సభకు భారీగా తరలిరావాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ..2018లో వెనేపల్లి చంద్రరావు వల్లనేనే పార్టీ టికెట్ కోల్పోయాను అని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలల క్రితం మళ్లీ కోదడ బిఆర్ఎస్ టికెట్ తనదేనని చందర్రావు ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి ఎంతో జరిగిందని పార్టీ వీడనికి మనసు ఒప్పుకోలేదన్నారు. సీఎం కెసిఆర్, కేటీఆర్‌ల ఆదేశాల మేరకు కోదాడలో బిఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్ గెలుపునకు కృషి చేస్తానన్నారు. పార్టీ వీడిన వారిని తిరిగి రావాలని కోరారు. కోదాడ నియోజకవర్గంలో పార్టీని గెలిపించి తన సత్తా చూపిస్తానన్నారు. ప్యాకేజీలకు ఎవరెవరు అమ్ముడుపోయారో బయటపెట్టాలని విమర్శలు గుప్పించే వారిపై ఘాటుగా స్పందించారు. సీఎం సభకు విజయంతో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అజయ్ కుమార్, కాసాని వెంకటేశ్వర్లు, ఎలూరి వెంకటేశ్వరరావు, శీలం సైదులు, పాలడుగు ప్రసాద్, సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

**మర్రిగూడ,25అక్టోబర్,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు.బుధవారం మేటిచందాపురం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఏరుకొండ అబ్బయ్య, బొల్లోజు శంకరాచారిలు బిఆర్ఎస్‌పార్టీలో చేరారు.ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.మునుగోడులో భారీ మెజార్టీతో గులాబి జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నామాపురం ఎంపిటిసి ఊరిపక్క సరిత నగేష్, సీనియర్ నాయకులు ఏరుకొండ లింగస్వామి, శిలువేరు రమేష్, లపంగి భిక్షం,దొడ్డి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల ప్రక్రియ నిబంధనపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి: కలెక్టర్

మొదటి పేజీ తరువాయి



నామినేషన్‌లకు వచ్చే వారికోసం ఎన్నికల నిబందనల ప్రకారం అధికారులు ఏర్పాట్లు చేయాలని కోరారు. నవంబర్ 3వ తేదీ ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటలకు నామినేషన్ పత్రాలను సమర్పించవచ్చు అన్నారు. 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 13వ తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. 15వ తేదీ వరకు నామినేషన్లను ఉపసంహరణకు గడువు ఉంటుంది. నవంబర్ 30వ తేదీన ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగిస్తారు. నామినేషన్‌లో భాగంగా ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ చేయవచ్చు అన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి ఎన్నికల ఖర్చు కోసం కొత్తగా బ్యాంక్ ఎకౌంట్ ప్రారంభించాలన్నారు. అందులోనే తన ఖర్చులను చూపాలన్నారు. అభ్యర్థులు జనరల్ కేటగిరి వారైతే 10వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి విధిగా రశీదు పొందాలన్నారు. ఎట్టి పరిస్థితులలోను డీడీలు , చెక్కులను అనుమతించరాదని తెలిపారు. నామినేషన్ పత్రాలు నమోదు చేసిన వివరాలను విధిగా పరిశీలించాలన్నారు. నామినేషన్ వేసే ప్రక్రియను పూర్తిగా వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. విధిగా తేదీ, టైం, సీరియల్ నెంబర్ సంబందిత రిజిస్టర్‌లో ప్రొఫార్మ నమోదు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆర్వోలు విధిగా నియమ నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆయన తెలిపారు. పార్టీ గుర్తులపై అవగాహన కలిగించారు. ఎక్కడ ఏలాంటి పొరపాట్లకు తావివరాదన్నారు. బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ పేపర్‌లు ఒకటికి రెండుసార్లు విధిగా చెక్ చేయాలని విఆర్‌ఓలకు పోస్టల్ బ్యాలెట్‌లో ముఖ్యంగా అబ్‌సెట్ ఓటర్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎన్‌కోర్‌ఆప్ వివరాలు విధిగా నమోదు చేయాలన్నారు. దీనిపై సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈనెల 27, 28వ తేదీలలో నియోజకవర్గ కేంద్రాలలో పిఓలు, ఏపిఓలకు శిక్షణా తరగతులు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం సెషన్స్ వారిగా మొత్తం నాలుగు సెషన్లలో పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్‌పాటిల్, జె.శ్రీనివాస్, ఎంసిసి నోడల్ అధికారి హరిసింగ్, రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేయాడానికి తప్పనిసరిగా గుర్తింపు కార్డు కావాలి: జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** పోలింగ్ రోజున ఓటు వేయడానికి పోటో ఓటర్ గుర్తింపు కార్డు లేదా ప్రత్యామ్నాయ పోటో గుర్తింపు కార్డు కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పోటో ఓటర్ గుర్తింపు కార్డు(ఎపిక్‌కార్డు) కలిగి ఉండాలని, లేదా ప్రత్యామా ్నయంగా కింద తెలిపిన 12రకాలలో ఎదైనా గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్ తెలిపారు.

ప్రత్యామ్నాయ ఫోటో దృవీకరణ పత్రాలు:

-ఆధార్‌కార్డు
-ఉపాధిహామీ జాబ్‌కార్డు
-బ్యాంకు/తపాలా కార్యాలయంలో జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్
-కేంద్ర కార్మికశ్శాఖ పథకం కింద జారీ చేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు
-డ్రైవింగ్ లైసెన్స్
-పాన్‌కార్డు
-రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమీషనర్, ఇండియా(ఆర్జీఐ)..నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్పీఆర్) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు
-భారతీయ పాస్‌పోర్టు
-ఫోటో గల పెన్షన్ పత్రాలు
-కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు/పీఏసూలు/పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపుకార్డులు
-ఎంపీలు/ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు
-కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వశాఖ జారీ చేసిన యూనిక్ డిజెబిలిటి గుర్తింపు కార్డు(యుడిఐడి)

# కనకదుర్గమ్మ దీవెన.. ప్రజల మద్దతుతో మరోసారి గెలుస్తా

## - ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త



కనకదుర్గమ్మ దీవెన నియోజకవర్గ ప్రజల మద్దతుతో మరోసారి హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందుతానని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని 14, 15 వార్డులలో దేవీ శరన్నవరాత్రి (విజయదశమి) ముగింపు ఉత్సవాల్లో పాల్గొని కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవాస భారతీయుడిగా ఉన్న తాను ఈ ప్రాంత అభివృద్ధి కోసం నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలతో ఎమ్మెల్యేగా పోటీ చేసి 2019 ఎన్నికల్లో గెలిచారన్నారు. ఎన్నికైన దగ్గర నుండి అభివృద్ధే లక్ష్యంగా సిఎం కెసిఆర్, కెటిఆర్‌ల సహకారంతో నియోజకవర్గంలో రూ.3వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారన్నారు. ఈసారి ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటి నాయకులు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు కెఎల్ఎన్.రావు, దొంగరి మంగమ్మ, నాయకులు, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు శ్రీకారం

గుండాల ప్రభాతవార్త :

ప్రస్తుత వానాకాలంలో ధాన్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థ సన్నద్ధమైంది. జిల్లాలో సాగైన వరి విస్తీర్ణం, దిగుబడి అంచనాకు అనుగుణంగా ప్రభుత్వ మద్దతు ధరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రణాళిక రూపొందించింది.ఇప్పటికే ఓ వైపు కోతలు షురూ కాగా, పలు చోట్ల ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొస్తున్నారు. కేంద్రాల్లో మౌళిక వసతులతో పాటు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా వరి పండిస్తుంటారు. ప్రస్తుత వానాకాలంలో వర్షాలు కురవడంతో భూగర్భజలాలు సమృద్ధిగా ఉన్నాయి. చెరువులు, కుంటల్లోని నీళ్ళు వచ్చి చేరడంతో ఈ సారి అంచనాకు మించి పంటలు సాగయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో కనీస కల్పనకు ఆయాశాఖలు సన్నద్ధమయ్యాయి. కొనుగోళ్ళకు అవసరమయ్యే సదుపాయాలను పౌరసరఫరాల సంస్థ సమకూర్చనుంది. టార్పాలిన్‌లు, తేమ కొలిచే తూకం యంత్రాలు, ధాన్యం శుభ్రం వంటి కారణాలెన్నో ఉన్నాయి. చాలా సందర్భాల్లో రైతులు రోడెక్కి ఆందోళనలు చేశారు. పూర్తిస్థాయిలో లారీలు అందుబాటులోకి ఉండకపోవడం మరో ప్రధాన కారణం. అప్పటికప్పుడు దాని వెళ్ళే లారీలను ఆపి కేంద్రాలకు తరలించి అక్కడ నుండి ధాన్యాన్ని మిల్లులకు పంపించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు పౌరసరఫరాల సంస్థ తొలిసారిగా జిల్లా స్థాయిలో ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. కేంద్రం నుండిలారీ ఎప్పుడు బయల్దేరింది. మిల్లుకు చేరిందా లేదా .. ఎక్కడైనా నిలిచిపోయిందా అనేది ట్రాకింగ్ సిస్టం ద్వారా తెలుస్తోంది. ఇదిలా ఉంటే జిల్లా వ్యాప్తంగా 3,94,300 ఎకరాల్లో వరి సాగు చేశారు. లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. 312 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. మార్కెటింగ్ శాఖ మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టగా పౌర సరఫరాల సంస్థ కొనుగోలు చేసిన ధాన్యం తరలింపునకు తీసుకోవాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇప్పటికే ధాన్యం వచ్చిన కేంద్రాలను శుక్రవారం నుంచి సుమారు జిల్లాలో 50 కేంద్రాలను తెరిచేందుకు ఏర్పాట్లు చేశారు. ఐకేపీ 83, పీఏసీఎస్ -209, కేంద్రాలను కేటాయించపులు జరిగాయి. 5.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేతికి వస్తుందని అంచనా వేస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తే ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలు రూ.2203, బీ.గ్రేడ్ ధాన్యాన్ని రూ.2,181కి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించారు. రైతులు నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని ఆరబెట్టి, తాలు మట్టి పెళ్ళలు, చెత్తాచెదారం లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# కేసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

## -బీఆర్ఎస్ మండల ఇంచార్జ్ మల్లేష్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఆలేరు నియోజకవర్గంలో ఈ నెల 29వ తేదీ అనగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలేరులో జరుగు బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ విచ్చేస్తున్నారని, కావున ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు (ఎం) మండలం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని జరబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ మల్లేశంగౌడ్ కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు (ఎం) మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుపుతూ ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, యాస ఇంద్రారెడ్డి, కోరే భిక్షపతి, బాషబోయిన ఉప్పలయ్య, ప్రతికంఠం పూర్ణచంద్రరాజు, కాంబోజు భానుప్రకాష్, గడ్డం దశరథ, కోలా సత్తయ్య, కట్టెల నర్సయ్య, మామిడి శ్రీనివాస్‌రెడ్డి, గొట్టేటి శ్రీని వాస్, ఎం.డీ.అజిముద్దీన్, తవిటి వెంకటేశ్వర్లు, మేడి శ్రీనివాస్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, మండల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్, దత్తాయిపల్లి, వేల్పుపల్లి, వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారాన్ని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్‌లు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇబ్రహీంపూర్, దత్తాయిపల్లి, వేల్పుపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ మెనిఫెస్టో పత్రాలను ఇంటింటికి తిరుగుతూ అందజేసి వాటిని గ్రామస్తులకు వివరించారు. మూడోసారి ముఖ్యమంత్రి కేసిఆర్‌ను గెలిపించాలని కోరారు.పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, సర్పంచ్‌లు నాగారం మహేందర్, వెన్నకూచి రామ్మోహన్‌శర్మ, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు బూరుగు మధుసూదన్‌రెడ్డి, టీఆరెస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గోనే శోభ, టీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు సీసా భరత్‌గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుండ ప్రభాకర్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, నాయకులు సింగం వెంకటేశం, గుడిపాటి కర్ణాకర్‌రెడ్డి, బొడ్డేల్లి లక్ష్మణ్, నాగారం అంజయ్య, గుడుక మహేష్, దడ్లయిసానిరతి ప్రభాకర్‌రెడ్డి, నలరాజు, మాజీ ఎంపీటీసీ కొండం రఘురాములు, పొన్నరాజు గణేష్, గొప్ప మోహన్‌రెడ్డి, నర్సింలు, తిరుపతిరెడ్డి, సిద్దులు, కల్లూరి నరసింహారెడ్డి ఎర్ర పాప్య, కల్లూరి శ్రీనివాసరెడ్డి, లక్ష్మయ్య, బొల్లారం రవి, తుర్కపల్లి గ్రామ అధ్యక్షుడు బోయిని సత్తయ్య, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జన చైతన్య ట్రస్ట్ ద్వారా రక్తదానం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని యాతవాకిళ్లకు చెందిన వ్యక్తికి పాము కరిచి బి పాజిటివ్ రక్తం అవసరం కాగా జన చైతన్య ట్రస్ట్ దృష్టికి తీసుకు రావడంతో బుధవారం ట్రస్ట్ సభ్యుడు, ఆర్ఎంపి వైద్యుడు సిద్ధు ద్వారా రక్తం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్ మాట్లాడుతూ పేదలకు వైద్య సహాయంలో భాగంగా రక్తం అవసరమైనప్పుడు తమ ట్రస్ట్ ద్వారా వారికి అందించి సేవ చేస్తున్నట్లు తెలిపారు. మనం ఇచ్చే రక్తం ఇంకొకరి ప్రాణాలను కాపాడుతుందని ప్రతి ఒకరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపిడిఓ

గుర్రంపోడ్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



మండలంలోని కాచారం,జిన్నాయిచింత గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎంపిడిఓ సిపాద సుధాకర్ ఐకెపి ఎపిఎం పద్మలు ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యము నాణ్యమైన వంటి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే కల్పించిన మద్దతు ధరను పొందవచ్చునని అన్నారు. తేమ మట్టి చెత్త చెదారం లేకుండా తూర్పాల బట్టి తీసుకురావాలని మధ్యవర్తుల ప్రమాణము లేకుండా తూకంలో ఎలాంటి పొరపాటు లేకుండా రైతులకు న్యాయం అయ్యేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొందవచ్చునని రైతులు దళారు చేతిలోమోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించుకుంటే రైతులకు ఎలాంటి మోసం జరగదన్నారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ బైరెడ్డి రాజేశ్వరి,శేఖర్, వివోఏలు యాదమ్మ, శంకర్, యాదయ్య, సునీత, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌పార్టీ మెనిఫెస్టోపై నాయకుల ప్రచారం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కర్రే బీరు మల్లయ్య ఆధ్వర్యంలో 200మంది కార్యకర్తలతో పిట్టలగూడెం ఎస్సీ కాలనీలో ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, మల్లపురం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ దాతరపల్లి ఎంపీటీసీ కల్నె ఐలయ్య, కెసిఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలన్నీ గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ ఆలేరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు కారింగుల కిష్టయ్య, చల్లూరి స్వామి, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, మధు, రాజు, రమేష్, శ్రీకాంత్, శ్రీశైలం, శేఖర్, రాజు, మల్లేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల నిశ్శబ్ధం విప్లవం మొదలైంది

**గల్ఫ్ కార్మికల ఐక్యవేదిక**
**6నియోజకవర్గాల్లో పోటీ చేసి సత్తా చాటుతాం**

కోరుట్ల, ప్రభాతవార్త




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికులను మోసం చేశారని, గల్ఫ్ కార్మికుల నిశ్శబ్ధ విప్లవం మొదలైందని, కార్మికుల పక్షాన ఈ శాసన సభ ఎన్నికల్లో 6నియోజకవర్గాల్లో పోటీలో ఉంటున్నామని గల్ఫ్ కార్మికుల (జేఏసీ) ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగ్గిళ్ల రవిగౌడ్, రైతు ఉద్యమ నాయకులు చెన్నమనేని శ్రీనివాస్‌రావు అన్నారు. పట్టణంలోని ఇస్టా రెస్టారెంట్‌లో కోరుట్ల నియోజకవర్గ స్థాయి గల్ఫ్ కార్మికుల ఐక్యవేదిక సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో మొత్తం 28వేల మంది గల్ఫ్ కార్మికులున్నారని, ఈ కార్మికులంతా గల్ఫ్ దేశాల్లోని 24సంఘాలతో దుబాయ్ దేశంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏకగ్రీవంగా తీర్మాణం చేసుకున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డు, రూ. 5లక్షల బీమా ఏర్పాటు చేస్తామని మోసం చేశారన్నారు. ఈ సారి బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మానిఫెస్టోలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఏలాంటి ఊసెత్తకపోవడంతో గల్ఫ్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15లక్షల మంది గల్ఫ్ కార్మికులున్నారని, కోరుట్ల నియోజకవర్గంలో 28వేల మంది గల్ఫ్ దేశాల్లో జీవనం సాగిస్తున్నారన్నారు. కరోనా సమయంలో క్వారెంటెన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అధికంగా డబ్బులు కాజేసి మోసం చేసిందని, కేంద్ర ప్రభుత్వం విమానాల చార్జీలతో గల్ఫ్ కార్మికులకు తీవ్ర భారం మోపిందని విమర్శించారు. కార్మికుల పట్ల చిన్నచూపినందుకు గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీలను చిత్తుగా ఓడించామని, ఈ సారి ఎన్నికల్లో 6నియోజకవర్గాల్లో అన్ని పార్టీల నాయకులను ఓడించి విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికుల బాధలు తెలిసేందుకు సీయం కేసీఆర్ పోటీ చేసే కామారెడ్డి కార్మికులతో వంద వరకు నామినేషన్‌లు వేయిస్తామన్నారు. గల్ఫ్ కార్మికులను అవమానిస్తూ స్థానిక నాయకులు ప్రసంగాలు చేస్తున్నారని, ఈ ఎన్నికల్లో వారికి సరైన గుణపాఠం చెబుతామన్నారు. రాష్ట్రంలోని సిరిసిల్లా, వేములాడ, కోరుట్ల, జగిత్యాల, బాల్కొండ, నిర్మల్ నియోజకవర్గాల్లో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీల్లో ఉంటారని, స్థానిక రైతు సంఘాలను కలుపుకొని ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో గల్ఫ్ కార్మికుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బూత్కూరి కాంత, గల్ఫ్ కార్మికుల వ్యవహారాల ఇంచార్జీ మంద భీంరెడ్డి, జేఏసీ నాయకులు పెనుకుల అశోక్, సంగెం మోహన్‌రెడ్డి, బైరి రవి, కారం మారుతి, బీడీ కార్మిక నాయకులు రాపెల్లి శ్రీనివాస్, చెన్న విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఆపద మొక్కులు మొక్కే కాంగ్రెస్‌పార్టీ వాళ్లను నమ్మవద్దు

**సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్**

వెల్గటూర్, ప్రభాతవార్త :

ఎన్నికల వేళ గ్రామాల్లో ప్రజలను మభ్యపెట్టే ఆపద మొక్కులు మొక్కే కాంగ్రెస్‌పార్టీ వాళ్లను ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా బుధవారం ఎస్సీ కాలనీల్లో,మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయాలకు,ఇండ్లలోని గడపగడపకు ప్రత్యేక్షంగా వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టి,కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మాల సంఘం అధ్యక్షులు జూపాక కిరణ్ ఆధ్వర్యంలో మహిళలు వీర తిలకం దిద్ది మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.అనంతరం పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.అనంతరం కాలనీ వాసులతో మాట్లాడారు.60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజల సంక్షేమానికి,అభివృద్ధికి ఏమి చేయలేదని,కానీ ఇప్పుడు ఎన్నికలు రాగానే గ్రామాల్లో ప్రజలు దగ్గరకు వచ్చి లేని పోని హామీలు చెప్పి,ఆపద మొక్కులు మొక్కుతున్నారని,వాళ్ల మాయమాటలకు లొంగకుండా కాంగ్రెస్‌వాళ్లను తరిమి కొట్టాలని ప్రజలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పెన్షన్ 200,గ్రామాల్లో రోడ్లు,మౌలిక వసతులు, త్రాగునీరు,సాగునీరు.ఎరువులు లేక రైతులు ఆత్మహత్యలు ఉండేవని,దళిత కాలనీలో ఎలాంటి మౌలిక వసతులు లేక అల్లాడి పోయే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు.కెసిఆర్ పాలన 10 సంవత్సరాల కాలంలో



సాగు,త్రాగునీరు,ప్రాజెక్టులు,24 గంటల కరెంటు,ఎరువులు, కళ్యాణలక్ష్మి,షాదిముబారక్,పెన్షన్స్, దళితబంధు, రైతుబంధు,రైతుభీమా, బిసిబంధు, గురుకులాలు,మెడికల్ కాలేజిలు,నెలకొల్పి ప్రగతిపథంలో దూసుకుపోతుందన్నారు.మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే వచ్చే 5 సంవత్సరాలు కడుపులో పెట్టి చూసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుధారామస్వామి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచంద్రం గౌడ్,జూపాక కుమార్,గండ్ర విష్ణువర్ధన్‌రావు,గండ్ర నర్సింగరావు,గుండా జగదీష్,రామ్‌రెడ్డి,చుక్క శంకర్‌రావు,ముగాల సత్యం,పెద్దురి భరత్,రంగు తిరుపతి,రాజేశ్వర్‌రెడ్డి,బోధకుంటి రమేష్,తిరుమల చారి,సింధూజ రెడ్డి,బిడారి తిరుపతి,కొప్పుల సురేష్,అనుమల తిరుపతి,బండామీది ముత్తయ్య,జీరెడ్డి మహేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**

జైనథ్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ నియోజకవర్గ ప్రజలు ఓటర్లు ఈసార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని బీజేపీ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి పాయల శంకర్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన జైనథ్ శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు లోక ప్రవీణ్‌రెడ్డి, చిలుకూరి జ్యోతిరెడ్డి, జైనథ్, బీజేఎ మండల పార్టీ అధ్యక్షులు కటకం రాందాస్, కిసాన్ మోర్చా జైనథ్ మండల అధ్యక్షులు ఏనుగు రాకేష్‌రెడ్డి, జిల్లా మండల నాయకులు ఏనుగు రతన్‌రెడ్డి, జైనథ్ ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, సామ రమేశ్‌రెడ్డి, నారకట్ల ప్రతాప్ యాదవ్‌లతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రూ.1,40,000 నగదు పట్టివేత

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని పిప్పర్‌వాడ టోల్ ప్లాజా వద్ద బుధవారం ఆదిలాబాద్ వన్‌టౌన్ ఎస్సై జి.నారాయణ ఆధ్వర్యంలో రూ.1,40,000 నగదును పట్టుకున్నారు. ఎస్సై జి. నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. కారు షిఫ్ట్ నెంబర్ (ఎంహెచ్29బీవీ6646) పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలోని యావత్ మాల్ నుంచి ఆదిలాబాద్ వైపు వస్తున్న వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అందులో ఉన్న కార్ డ్రైవర్ ఆకాష్ బద్రీనాథ్ రాథోడ్ సన్నాఫ్ బద్రీనాథ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారికి 1లక్ష40,000 ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో ఆదిలాబాద్ స్టాటిక్ సర్వే లైన్స్ టీం అధికారులు కేసు నమోదు చేశారు.

# కోరుట్ల సేవాదల్ యువకుని రక్తదానం

కోరుట్ల, ప్రభాతవార్త



కరీంనగర్‌లోని చల్మెడ ఆనంద్‌రావు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముదిగొండ ప్రవీణ్‌కు చికిత్స నిమిత్తం ఏ-పాజిటివ్ రక్తం అవసరమవగా సమాచారం అందించిన మెట్‌పల్లి సంజీవ్ కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు విషయం తెలిపారు. స్పందించిన నాగరాజు సేవాదల్ సభ్యుడు కొక్కెర మధుచే రక్తదానం చేయించి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన మధును రోగి బంధువులు, ఆస్పత్రి వైద్యులు, సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, అడ్డబాయ్స్ అధ్యక్షుడు కొక్కెర మహేష్, బొమ్మడి రాజులు అభినందించారు.

# పదవతరగతి స్నేహితుల ఆర్థిక సహాయం

జూలపల్లి,ప్రభాతవార్త :



మిత్రబృందం ఆర్థిక సహాయం,ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండలం వడకాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో తోటపల్లి సంతోష్ సూసైడ్ చేసుకని మరణించిగా నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని పదవతరగతి 2007 సంవత్సరానికి చెందిన స్నేహితులు అందరూ కలసి వారి కుటుంబానికి 14550 రూపాయల సంతోష్ కుమారుడు తోటపల్లి హర్షవర్ధన్‌కి ఆర్థిక సహాయం అందజేశారు.

# సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం

జైనథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన జైనథ్ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని సోయా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా సహకార సంఘం అధికారి మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన జైనథ్ మార్కెట్ కార్యాలయ ఆవరణలో జైనథ్ పీఏసీఎస్ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, రైతులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం సూపరిండెంటెంట్ ఏఆర్ ఆత్మారాం, జైనథ్ సీఈఓ జి.గంగన్న, మార్కెట్ కార్యదర్శి కె.మధుకర్, జైనథ్ సహకార సంఘం ఆఫీస్ అసిస్టెంట్ ప్రశాంత్, కార్యదర్శి సుశీల్‌కుమార్, మార్కెట్ సూపర్‌వైజర్ శ్రీనివాసులతో పాటు ఆయా గ్రామాల సోయాబీన్ రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్ నియా మకం అయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్య క్షుడు, రామగుండం అ భ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ఆయనకు నియామకపు ఉత్తర్వు లను బుధవారం అంద జేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లా డుతూ తనకు ఈ అవకాశంకల్పించిన మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిషలు శ్రమిస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ గిరిజనులను ఓటుబ్యాంకు రాజకీయాలకే వాడుకున్నారు: రాష్ట్ర ట్రైకార్ చైర్మన్



హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 25:

కాంగ్రెస్ పార్టీ గిరిజనులను ఓటుబ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే వాడుకున్నారు తప్ప గిరిజన అభివృద్ధికి పాటుపడిన దాఖలాలు లేవని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్‌లు అన్నారు. ఈనెల 29న మంత్రి సత్యవతి రాథోడ్ సాగర్ నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే గిరిజన జీవితాల్లో వెలుగు నిండాయన్నారు. హాలియాలో బంజారా భవన్ శంకుస్థాపన కోసం మంత్రి సత్యవతి రాథోడ్ సమయం ఇవ్వడం, తరువాత అనివార్య కారణాల వల్ల మంత్రి నియోజకవర్గ పర్యటన వాయిదా పడడం, ఇంతలో ఎన్నికల కోడ్ వచ్చిందని, ఎన్నికల కోడ్ వల్ల బంజారా భవన్ పనులు అలస్యం కావద్దనే నేను బంజారా భవన్ పనులకు శంకుస్థాపన చేయాలని ఎమ్మెల్యేకు సూచించినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క గిరిజనులు సైనికుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఏఐబీఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బిక్క్యనాయక్, పాక్స్ జిల్లా డైరెక్టర్ జయరాంనాయక్, మండల పార్టీ అధ్యక్షులు రవినాయక్, ముడావత్ బాలాజీ, ధనావత్ రవి, పాల్యా చందునాయక్, సుశీల్‌నాయక్, రాజేష్‌నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ల కక్కుర్తితోనే మేడిగడ్డ బ్యారేజి కుంగిపోయింది : బిఎస్‌పి

చౌటుప్పల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త



కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.వేల కోట్ల స్కాం జరిగిన విషయం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ అందోజు శంకరాచారి ఆరోపించారు. చౌటుప్పల్‌లోని బిఎస్‌పి కార్యాలయం వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అవినీతి పాలనతో కేసిఆర్ ప్రభుత్వం కూరుకపోయిందన్నారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తూ అప్పుల ఊబిలోకి దింపాడన్నారు. కోటి ఎకరాల మాగానికి నీళ్ల అందిస్తామని కాళేశ్వరం ప్రాజెక్టుతో నాలుగు కోట్ల ప్రజలను మోసం చేసి నేటి వరకు చుక్క నీరు అందించలేదన్నారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్‌పి ఆద్వర్యంలో ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ అధ్యక్షులు సుక్క లింగస్వామి, కత్తుల నర్సిహా, మస్కు నర్సింహా, కత్తుల పరమేష్, సుక్క ప్రమీల, కాసోజు వాణి, మాద రమేష్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌తోనే నిజమైన అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే : జడ్పీ చైర్మన్

నార్కట్‌పల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



అనతి కాలంలోని అనిర్వచనీయమైన అభివృద్ధిని చేసి చూపించి దశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టిన ఘనత బిఆర్ఎస్ సారధి కేసీఆర్ వల్లనే సాధ్యమయిందని మరెవరి వలన కాదని జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని నక్కలపల్లి గ్రామంలో డెంకల నరేష్ సహ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులకు బిఆర్ఎస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.ఇచ్చిన హామీలమేరకే కాకుండా మరెన్నో అభివృద్ధి పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమఫలాలను అందేలా చేశారని ఆయన అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈద మాధవి నరసింహ, మాజి ఎంపిటిసి చినేటి సత్తయ్య, ఉపసర్పంచ్ శ్రీపతి సైదులు, మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవి, గద్దపాటి సైదులు, గుత్తా కరుణాకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు విష్ణుమూర్తి, టిఆర్ఎస్ నాయకులు డె ంకల సత్తయ్య, భాషపాక భిక్షమయ్య, సింగారపు యాదయ్య, కంచర్ల విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

చింతపల్లి, ప్రభాతవార్త :



చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన బూషిపాక బాలయ్య మృతి బాధాకరం అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం కుర్మేడు గ్రామంలో బాలయ్య మృతదేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. చింతపల్లి మంలం గొల్లపల్లి గ్రామానికి చెందిన నల్లవెల్లి సాలమ్మ ఇటీవలే మృతిచెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. ఆయన వెంట చింతపల్లి బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అండేకార్ అశోక్, బీఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలంగౌడ్, కుర్మేడ మాజీ సర్పంచ్ నాదిరి రమేష్, మాజీ ఎంపీటీసీ సోమప్ప, రైతు సమన్వయ సమితి సభ్యుడు నాదిరి శ్రీశైలం, గడ్డం శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

చౌటుప్పల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనీ కంపెనీ ముందు బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంకిరెడ్డిగూడెంకు చెందిన దొడ్డ ఊషయ్య(55) చౌటుప్పల్‌లోని పద్మాశాలి కాలనీలో నివాసం ఉంటూ దివీస్ కంపెనీలో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. విధులకు హాజరయ్యేందుకు ఇంటి నుంచి సైకిల్‌పై వెళ్తున్న క్రమంలో శ్రీనీ కంపెనీ సమీపంలోకి వెళ్లగానే హైద్రాబాద్ నుంచి విజయవాడ వైపు వెల్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తల, కాలు, చేతులు నుజ్జు నుజ్జు అయ్యి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి అల్లుడు పాలెం శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ దేవేందర్ తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త



రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని ఆర్థిక ప్రగతి సాధించాలని జిల్లా సహకార శాఖా అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. నారాయణపురంలో పిఎసిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఎఓ నాగరాజు, ఎఇఒలు శశి బిందు, మానిటరింగ్ అధికిరి జమీల్ హమ్మద్, సిఇఒ శేఖర్, సిబ్బంది యాదయ్య, రవితేజ తదితరులున్నారు.

# ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

నార్కట్‌పల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఎంతో నిష్టగా భక్తితో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో స్థానిక వాసవీ భవన్‌లో నిర్వహించారు.బుధవారం ఉత్సవాల ముగింపు సందర్భంగా దుర్గామాత శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.మేళతాలాలు, బ్యాండుబాజాలు, నృత్యాలు, ఆటపాటలు, బాణాసంచాల వెలుగుల మధ్య అమ్మవారి శోభాయాత్రను ఎంతో ఘనంగా నిర్వహించారు.పురుషులు, మహిళలు, చిన్నారులు ప్రతీ ఒక్కరూ శోభాయాత్రలో పాల్గొని అమ్మవారికి ఘనంగా వీడ్కోలు పలికారు.మళ్ళీ సంవత్సరం మరలా ఉత్సవాలనుఇంకా ఘనంగా నిర్వహించేలా దీవించాలని కోరారు.గత పది రోజులుగా అమ్మవారిని వివిధ రూపాలలో భక్తితో పూజించి నేడు వీడ్కోలు పలికారు.కార్యక్రమంలో పట్టణ , మండల ఆర్యవైశ్య ఆర్యవైశ్య సంఘం నాయకులు, స్థానిక ఆర్యవైశ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మూడోసారి కేసిఆర్‌ని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు పట్టుదలతో వున్నారు

-ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చింతపల్లి, ప్రభాతవార్త :



మూడోసారి కేసిఆర్‌ని ముఖ్య మంత్రిగా చూడాలని ప్రజలు పట్టుదలతో వున్నారని దేవరకొండ ఎమ్మెల్యే, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రామావత్ రవీంద్రత కుమార్ అన్నారు. చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన పలు పార్టీల నుండి సుమారు 20 కుటుంబాల యువకులు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు సీఎం కెసిఆర్ అని ఆయన తెలిపారు. సీఎం కెసిఆర్‌నీ మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు పట్టుదలతో ఉన్నారు అని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఇంకా అభ్యర్థులు దొరకడం లేదు అని ఆయన తెలిపారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాలన్న ఢిల్లీ నాయకులే డిసైడ్ చేయాల్సిన దౌర్భాగ్య స్థితిలో ఉంది అని ఆయన అన్నారు. ప్రజల కష్ట సుఖాలు తెలిసిన బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

గత పది రోజులుగా వివిధ అవతారాలలో భక్తులకు దర్శనిమిచ్చి కరుణించిన అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు దసరా పర్వదినంతో ముగిసినవి.మంగళవారం దసరా పండుగ రోజు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారి అలంకారాల చీరలు, కలశాలు, లడ్డూ, నాణేలు, నోట్ల దండలను వేలం వేశారు.భక్తులు ఎంతో ఉత్సాహంతో వేలంపాటలో పాల్గొని అమ్మవారి వస్తువులను ఆమె ఆశీర్వదంగా కైవసం చేసుకున్నారు.పట్టణ కేంద్రానికి చెందిన పలువురు అమ్మవారి అలంకారాలకు వినియోగించిన చీరలు, కలశములు, శ్రీచక్ర యంత్రము, వెండి నాణేలను పాటపాడి గెలుచుకున్న వారికి బుధవారం అందజేశారు.కార్యక్రమాలు ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు, పట్టణ ఆర్యవైశ్యులు భక్తులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్

## కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## మెజార్టీయే లక్ష్యంగా పనిచేద్దాం: బద్దం సుధీర్

**తిప్పర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

గడప గడపకు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుదీర్, ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్య ఎంపిటిసి బత్తిని మట్టయ్య గౌడ్‌లు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిప్పర్తి మండల కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు హామీలను ప్రతి ఒక్కరూ వివరించారు. కాంగ్రెస్ పార్టీ వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నెల రోజులు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులు పనిచేస్తూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి భారీ మెజార్టీ ఏ లక్ష్యంగా ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం ప్రశాంత్, బద్దం సైదులు, గుండు శ్రీనివాస్‌గౌడ్, రమణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాజు, ఆదిమూలం సురేష్, ఎస్‌కె అలీలతీఫ్, పాషా, తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు తండు సతీష్‌గౌడ్, జానకిరాములు, వంగూరి గిరి, జాకెట్ భాస్కర్, బత్తుల సోమరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ శివకృష్ణ, నూకల వెంకన్న, గుండెబోయిన సైదులు, మహమ్మద్ జావిద్, అహ్మద్ గౌస్ పాషా, చింతకుంట్ల నాగరాజు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.








## అనిశెట్టిదుప్పలపల్లి గ్రామంలో బిజెపిలోకి వలసల పర్వం



**తిప్పర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

తిప్పర్తి మండలం అనిశెట్టిదుప్పలపల్లి గ్రామం నుండి బిజెపి పార్టీలో జాయినింగ్ అయినా గంటికంపు దుర్గప్రసాద్‌మల్లయ్య, వరుణ్, ఈశ్వర్, మధు, మామిడి సురేష్, శ్రీను, సోమనబోయిన రాజేష్, గద్దల రమేష్, సతీష్, ఒంటిపాక జానయ్య, పేర్ల నర్సింహ్మా, వెంకన్న, రాఘవేంద్ర, సంజయ్, నకరికంటి మధు, శివ, వంశీ, ఒంటిపాక బన్ని, కందికంటి నాని, జెరిపోతుల విష్ణు, వంటిపాక అరవింద్, దోంగారి అక్షిత్, మహేష్, నరేష్, వంటిపాకనగేష్, గంటికంపు మారయ్య, సకలవ్య సతీష్, బిజెపిరాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వాన్ని బలపరుస్తూ బిజెపి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈకార్యక్రమంలో బిజెపి పార్టీ తిప్పర్తి మండల అధ్యక్షులు వినయ్ కుమార్, గంగాధర్, సీనియర్ నాయకులు మల్లయ్య, నకిరికంటి నాగేంద్రబాబు, గంటికంపు యాదయ్య, నకిరేకంటి మహేష్, వటిపాక అనిల్, బిక్షం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..

## టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**తిప్పర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

తిప్పర్తి జెడ్పిటిసి గుత్తా ప్రధాన అనుచరుడు పాశం రామ్‌రెడ్డి తిప్పర్తి ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, రైతుబంధు మండల అధ్యక్షులు ముత్తినేని శ్యామ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నాకు మద్దతు ఇవ్వండి పార్టీలోకి వచ్చే వారికి మాటిస్తున్న వచ్చే ఐదేళ్లుమీ సేవలో ఉంటా నల్లగొండ ను ప్రశాంతంగా అభివృద్ధి చేసుకుందాం. 2018లో నల్లగొండ ఎమ్మెల్యేగా ఓడిపోయినా భువనగిరి ఎంపిగా గెలిపించారు. నల్లగొండ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. నేను నల్లగొండలో తిరిగితే ఎమ్మెల్యే మిమ్మల్నీ ఎక్కువ వేధిస్తాడని ఎక్కువ రాలేకపోయాను. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేదించామా? ప్రజలుకాంగ్రెస్ వైపు చూస్తున్నారు. రెండు సార్లు కెసిఆర్‌కి అవకాశం ఇచ్చారు. వేనేపల్లి చందర్‌రావు లాంటి వాళ్ళు కూడా కాంగ్రెస్‌లో చేరారు. స్థానిక ఎమ్మెల్యే గెలిచిన రెండు నెలలకే వేనేపల్లిని అనరాని మాటలు అన్నారు. 70 నుండి 80 సీట్లు గెలుస్తున్నామన్నారు. మిర్యాలగూడ మాకు బలమైన సీటు, పొత్తులు ఉంటాయా లేదా అనేది మాత్రం క్లారిటీ ఉంటుంది. నేను 50వేల మెజార్టీతో గెలుస్తున్నాను. కెటిఆర్ అమెరికాలో చదువుతున్న తెలివి ఇదేనా..? కారు కావాలా బెకార్ గాళ్ళు కావాలా అంటున్నావ్. మమ్మల్ని తిడితే పాపం తగులుతుంది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ని తిడితే పాపం తగులుతుంది. ప్రధాని పదవిని కూడా త్యాగం చేసిన కుటుంబం గాంధీ కుటుంబం సోనియా గాంధీ దేవత అని కుటుంబమే ఫోటో దిగింది. ఇప్పుడు బలి దేవత అని అంటున్నారు.

మీ ఆస్తులు వివరాలు అఫిడవిట్‌లో బయటపెడతాం. మానవత్వం ఉన్నవాళ్ళు ఎవరు వాళ్ళను తిట్టరు. ఈ సందర్భంగా పార్టీలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, చిలుక శ్రీనివాస్‌రెడ్డి, ఉయ్యాల నాగరాజు, నలపరాజు శ్రీనివాస్, మెరుగు వెంకన్న, యండి బాబర్, వంశీ, సర్పంచులు రొట్టెల రమేష్, ప్రవీణ్‌కుమార్, వెంకట్రామిరెడ్డి, హసన్, మర్రి యాదయ్య, సుశీల, శ్రీదేవి, సతీష్, తునేం రవి, ఎంపిటిసి సిరివెన్నెల, మాజీ సర్పంచ్‌లు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పెద్ద ఎత్తున పార్టీలో చేరడం జరిగింది.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**కేతేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి 100 మంది రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బుద్దె గణేష్, మాజీ వార్డు మెంబర్ కోట సైదయ్య, ఏగ్గిడి సత్యనారాయణ, యగ్గిడి వినోద, బుద్దె సురేష్, బుద్దె మధు, నవీన్, ఏనాసు రాకేష్, బ్రి సాయి, కోట రాఘవేంద్ర, ఆలుదాసు సైదులు, సాదె నవీన్, కోట నవీన్, వెంబటి బక్కయ్య, వద్దె సతీష్, కోట పూర్ణ చందర్‌రావు, సల్లోజు జానకమ్మ, గున్న స్వాతి, కోట పద్మ ఉన్నారు.

## జాతీయ రహదారిపై పండుగ సందడి



**చిట్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

దసరా పండుగకు గ్రామాలకు వెళ్ళిన ప్రజలు తిరిగి హైద్రాబాద్ బాట పటట్టడంతో జాతీయ రహదారి కార్లతో, వాహనాలతో రద్దీగా ఏర్పడింది. చిట్యాల జాతీయ రహదారిపై రోడ్డు దాటడానికి ద్విచక్ర వాహనదారులు పాదాచారులు నానా తంటాలు పడ్డారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కెసిఆర్ మళ్లీ సిఎం కావాలి

### మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**నల్లగొండ : ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్గొండ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిచిందని దేశానికి ఆదర్శంగా తెలంగాణ కానీ ఆదర్శ రాష్ట్రంగా నిలిపిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. మళ్లీ కెసిఆర్ రావాలి, మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన ప్రజలు కెసిఆర్‌నే ముఖ్యమంత్రిని చేస్తారని అన్నారు. నల్గొండ జిల్లాలో 12 స్థానాలు బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని జోస్యం చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో నాపైన కూడా కొన్ని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ప్రజలు అవేవి నమ్మవద్దని తెలిపారు. నేను ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ విజయం కోసమే పనిచేస్తానని తెలిపారు. కొన్ని కారణాల వల్ల కొంతమంది ఎమ్మెల్యేలు నాతో విడిపోవచ్చు అయిన వారి విజయాన్నే నేను ఉంటానని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో నాకు అభిమానులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, మిత్రులు ఉన్నారు. వారందరికి విజ్ఞప్తి మళ్లీ బిఆర్ఎస్ పార్టీనే గెలిపించండి. ఇప్పుడు నాకు పార్టీలు మారాల్సిన అవసరం లేదు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు ఘటన విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదు. సాంకేతిక సమస్యలు అప్పుడప్పుడు వస్తాయి.

## వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కేతేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలము రేగులగడ్డ నుండి బుధవారం వేముల వీరేశం సమక్షంలో 50మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ యువ నాయకులు పాల్గొనడం జరిగింది.



## వంగాల స్వామిగౌడ్ మృతదేహానికి పలువురు నివాళులు

**నల్లగొండ : ప్రభాతవార్త**

నల్గొండ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలోని బిజెపి సీనియర్ నాయకులు వంగాల స్వామిగౌడ్ నివాసంలో ఆయన పార్థివదేహాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నల్గొండ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్‌లు వేరే వేరు సమయంలో వంగాల స్వామిగౌడ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదేవిధంగా భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. వంగాల స్వామిగౌడ్ చేసిన సేవలను కొనియాడారు.



# మాయ మాటలతో మోసం చేసిన కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలి

**- ఆర్టీసీ కార్మికులను కోరిన మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్టీసీ కార్మికులకు మాయ మాటలు చెప్పి మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆర్టీసీ ఉద్యోగులను కోరారు. బుధవారం ఉదయం గోదావరిఖని ఆర్టీసీ కార్మికులను ఆయన కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు గత 25 సంవత్సరాలుగా రామగుండం ప్రాంత సమస్యలపై కొట్లాడుతున్న తనను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, మాయ మాటలతో కార్మికులను మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెప్పాలని కోరారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటామని, కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, మీ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయం కల్పించాలని ఎన్నికల కమీషన్‌ను కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలున్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్ నియా మకం అయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్య క్షుడు, రామగుండం అ భ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ఆయనకు నియామకపు ఉత్తర్వు లను బుధవారం అంద జేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లా డుతూ తనకు ఈ అవకాశంకల్పించిన మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిషలు శ్రమిస్తానని తెలిపారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వహాఖ అధ్యక్షుడిగా బారీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.




తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షుడిగా పెద్దపల్లికి చెందిన షేక్ అబ్బుల్ బారీ నియామకం అయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల్లో బారీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షుడు అంజిరెడ్డి ప్రకటించారు. పెద్దపల్లి లారీ అసోసియేషన్ అధ్యక్షునిగా అనేక పర్యాయాలు పని చేస్తున్న బారీ లారీ ఓనర్స్ సమస్యల పరిష్కారంలో చేసిన కృషిని గుర్తించి, రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించారు. భారీ ఎన్నిక పట్ల పెద్దపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం బుధవారం సభ్యులు బారీని ఘనంగా సత్కరించారు. తమ ఎన్నికకు సహకరించిన అందరికీ బారీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 31 వరకు ఫిట్ ఇండియా క్విజ్ రిజిస్ట్రేషన్ గడువు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఫిట్ ఇండియా క్విజ్ 2023లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువు అక్టోబర్ 31 వరకు ఉందని, ఆసక్తి గల వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ.సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 ప్రాంతీయ బాషలలో పరీక్ష నిర్వహించబడుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ప్రిలిమినరీ రౌండ్ కోసం అక్టోబర్ 31 వరకు వెబ్ సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని, ప్రతి పాఠశాల గరిష్ట పరిమితి లేకుండా కనీసం ఇద్దరు విద్యార్థులను నామినేట్ చేయాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సూచించడంజరిగిందని, ఆసక్తి గల విద్యార్థులు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కొనసాగుతున్న కొమురంభీం విగ్రహం ఏర్పాటు పనులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మన్యం వీరుడు ఆదివాసీ యోధుడు కొమురంభీం విగ్రహ పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షుడు కొట్నాక్ బారికరావు తెలిపారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జరుగుతున్న విగ్రహ నిర్మాణ పనులను సంఘం సభ్యులతో కలిసి పరిశీలించారు. త్వరతగతిన పనులను పూర్తి చేస్తామని, విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకుడు దుర్వా కృష్ణ ఉన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్‌బాబు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, నియమించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ధి ఏంటో చూపిస్తా

**- గడప గడపకు ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ధి ఏంటో చూపిస్తానని వేములవాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని గాంధీ నగర్, శివనగర్‌లో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. హామీ ఇచ్చిందంటే ఖచ్చితంగా చేసి చూపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మాట తప్పే అలవాటుకాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు. అన్నీ వర్గాల ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ నాయకుల ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



మల్లారెడ్డి తిరుపతి రెడ్డి, క్లస్టర్ డివిజన్ ఇన్‌ఛార్జి దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బుధవారం ప్రచారం నిర్వహించారు. 6 గ్యారెంటీ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా బూతులో ఉన్నటువంటి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి నాగరాజు, మెతుకు అవినాష్, రజిత తదితరులున్నారు.

## ఎడ్లబండిపై బీజేపీ నాయకుల ప్రచారం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ఏమాయికుంట గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో బీజేపీ నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం నుంచి ఇంద్రవెల్లి మండలం వరకు ఎడ్లబండిపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగం మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఖానాపూర్ నియోజక వర్గంలో బీజేపీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే అభ్యర్థి రాథోడ్ రమేష్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఎడ్లబండిపై ర్యాలీ నిర్వహించారు. ప్రతి రోజు ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, ఎంపీటీసీ విజయ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చంపత్‌రావు, ముండే రాజేశ్వర్, సంతోష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దిలీప్, నాయకులు కేంద్రే ప్రహ్లాద్ పాల్గొన్నారు.

# దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరేద్దాం

-నియోజక వర్గంలో పని చేసిందెవరో గుర్తించండి
-ప్రతి కార్యకర్త మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లాలి
-కాంగ్రెస్ గ్యారెంటీ లేని స్కీములను ప్రజలు నమ్మవద్దు
-కాంగ్రెస్ 60 ఏళ్లలో ఏం చేశారని ఓట్లు ఎట్లా అడుగుతున్నారు
-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవిందర్‌కుమార్



**పెద్దఅడిశర్లపల్లి,అక్టోబర్25,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పెద్దపీట చేశారని,బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా దేవరకొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి ప్రజలు పట్టం కట్టాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవిందర్‌కుమార్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డిలు అన్నారు,బుధవారం నాడు పిఏపల్లి,గుడిపల్లి మండలలోని ఘట్టునెమలిపురం, జి.భీమనపల్లి, ఘనిపల్లి, కేశనేనిపల్లి, పొల్కంపల్లి, ఘనపురం, అక్కంపల్లి, గుడిపల్లి, రోళ్ళకల్, చిల్కమర్రి గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు,కార్యకర్తలు కోలాటాలతో గిరిజన నృత్యాలతో మహిళలు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిందర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు,అలాంటి నాయకుడిని ప్రజలు మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు,ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన మ్యానిఫెస్టో ప్రతిపక్షాలకు షాకిచ్చిందన్నారు,కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దు అని ఆయన అన్నారు,కాంగ్రెస్ హాయంలో 60ఏళ్లలో జరగని అభివృద్ధి ఐదేళ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోజరిగిందని అన్నారు బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు,మరోసారి రాష్ట్రంలోను దేవరకొండ నియోజకవర్గంలోను బీఆర్ఎస్ పార్టీ జెండ ఎగరడం ఖాయం అని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్మారి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి నరితనర్సి0హ్మ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల అంజిరెడ్డి,కోదండపుర ం ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలయాదవ్,బీఆర్ఎస్ రా ష్ట్ర నాయకులు భీల్యానాయక్, జిల్లా నాయకులు ముత్యంరావు, ముచ్చర్ల శ్రీకాంత్,పాల్వాయి రంగారెడ్డి,తేరా మణిపాల్‌రెడ్డి,బాస్కర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు శీలం శేఖర్‌రెడ్డి,వెంకటయ్య,శ్రీనివాస్‌రెడ్డి,పద్మజగన్,ఎంపిటిసీలు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

చెక్ పోస్టులలో 24 గంటలు విధులు నిర్వహించాలి




**సూర్యాపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఎన్నికల విధులు ప్రతి ఒక్కరూ పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల నియమావళిని పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్‌రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎ. వెంకటరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంకతో కలిసి నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు యమ్ సిసి, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వివిఎస్‌టీ లను ఏర్పాటు చేయడమైనది ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు జరగకుండా పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ జి వెంకటేశ్వర్లు, జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## తిప్పర్తి మండలంలో బిఆర్ఎస్‌కు ఊహించని షాక్

జడ్పిటిసి, ఎంపిపితో పాటు బిఆర్ఎస్ పార్టీ
ప్రజాప్రతినిధులంతా కాంగ్రెస్ పార్టీలో చేరిక
ఎంపి కోమటిరెడ్డి సమక్షంలో హస్తం గూటికి



**నల్లగొండ, ప్రభాతవార్త :** నల్గొండ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి మరో ఊహించని షాక్ తగిలింది. తిప్పర్తి జడ్పిటిసి, గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రధాన అనుచరుడు పాశం రాంరెడ్డి, తిప్పర్తి ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, రైతు బంధు మండల అధ్యక్షుడు ముత్తినేని శ్యామ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు, బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి బుధవారం హైదరాబాదులోని టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారందరికి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

– బిఆర్ఎస్‌లో 400 మంది చేరిక



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పట్టణంలోని 27వ వార్డులోని దీక్షిత్‌నగర్, పూసలబజార్‌లకు చెందిన కాంగ్రెస్ పార్టీల 95 కుటుంబాలు, 400మందిపూసల సామాజికవర్గం కుటుంబాలు బుధవారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి ఆకర్షితులై అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కొంతమంది స్వార్థంతో అధికార పార్టీని వీడిన నిజమైన ప్రజలు బిఆర్ఎస్‌వైపు ఉన్నారన్నారు. నియోజక వర ్గంలో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నామన్నారు. తాను ఎమ్మెల్యే అని ఎప్పుడు గొప్పగా భావించలేదని ఎప్పుడు పేద, బడుగు వర్గాల సంక్షేమం కోరే సైదన్ననేనని అనా ్నరు. నియోజకవర్గానికి ఎప్పుడు అందుబా టులోనే ఉండి ఎప్పటి నుంచో పరిష్కారం కాని సమస్యలు పరిష్కరించి ఎంతో అభివృద్ధి చేశానన్నారు. నాపై నమ్మకం ఉంచి అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కారు గుర్తుకు ఓటువేసి మూడవసారిగా సిఎం కెసిఆర్‌గా గెలిపించు కోవాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో పూసల సంఘం నాయకులు తెప్ప ని రాములు, మట్టపల్లి, నాయిని శ్రీనివాసరావు, గురుమూర్తి, తోట చిన ్న సుబ్బారావు, వారి అనుచరవర్గం బిఆర్ఎస్‌లో చేరారు.

**బిఆర్ఎస్‌లో చేరిన బిఎస్‌పి నాయకుడు..**

హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన యాదవ సామాజికవర్గ నేత గత ఎన్నికల్లో బిఎస్‌పి అభ్యర్థిగా పోటీ చేసిన కీతవారిగూడెం మాజీ సర్పంచ్ దానరి శ్రీనివాస్‌యాదవ్ బుధవారం ఎమ్మెల్యే ్య క్యాంప్ కార్యాలయంలో ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

## స్త్రీ అంటేనే శక్తి స్వరూపిణి : జిల్లా జడ్జి కే మారుతి దేవి







**భువనగిరి ప్రభాతవార్త:** దసరా పండుగ పురస్కరించుకొని బుధవారం భువనగిరి కోర్టు బార్ అసోసియేషన్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే మారుతిదేవి, సివిల్ జడ్జికే మురళీ మోహన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆడవారిని గౌరవించడం పురాతనం నుండే మన సాంప్రదాయమని, స్త్రీ అంటేనే శక్తి స్వరూపిణి అని, దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.మారుతిదేవి మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదేలే వంచ దామోదర్ రెడ్డి, బొబ్బల కేశవరెడ్డి, జి బాబురావు, నరసింహ యాదవ్, జి స్వామి, బొమ్మ వెంకటేష్, ఆకుల ఆంజనేయులు, పి శ్రీ ధర్, ఎస్ రవికుమార్, అర్జున్, వేదేశ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ఎస్పీ



**సూర్యాపేటక్రైం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా కేంద్రంలో పోలీస్ కేంద్ర బలగాలతో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ బుధవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఎస్పీ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ సిబ్బంది పారా మిలిటరీ సిబ్బంది పోలీస్ కవాతుని నిర్వహించారు. పౌరులు ఎన్నికల లోబడి నడుచుకోవాలి. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడిన గొడవలు సృష్టించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సబ్ డివిజన్ డీఎస్పీ నాగభూషణం, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాజేష్, మహేష్, సీఐలు రాజశేఖర్, అశోక్‌రెడ్డి, సర్కిల్ ఎస్ఐలు పాల్గొన్నారు.

# రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలి



భువనగిరి ప్రభాతవార్త : నామినేషన్ల ప్రక్రియ పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు, కె జెండగే రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సూచించారు. బుధవారం ఆయన కలెక్టరేటు సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లు, పరిశీలన, ఫారమ్7–ఎ దరఖాస్తు ప్రిపరేషన్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికల ప్రక్రియలో నామినేషన్లు స్వీకరణ, వాటి పరిశీలన., నామినేషన్ల ఉపసంహరణ వంటి అంశాలు చాలా కీలకమైన ప్రక్రియలని, వాటిపై క్షుణ్ణంగా అవగాహణ పెంపొందించుకోవాలని, నామినేషన్ల ప్రక్రియ కోసం చేయవలసిన పనులు, రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, సిబ్బంది ఎవరెవరు ఏ పనులు నిర్వహించాలనేది ముందే ఏర్పాటు చేసుకొని పూర్తి ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని,. 2కంప్యూటర్స్, స్కానర్స్, ఫాక్స్, 4సెట్ల ఓటరు జాబితా, సిసిటివి, వీడియోగ్రాఫర్, వాల్‌క్లాక్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ మైక్ తప్పనిసరిగా ఉండాలని, అకౌంట్ రిజిస్టర్స్, ఎంసిసి గైడ్లైన్స్‌చ స్పీడ్ ఎక్కువగా ఉన్న ఇంటర్నెట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యారికేడింగ్ వ్యవస్థ పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థి నామినేషన్ల పరిశీలన రోజుకు 25సంవత్సరములు నిండి ఉండాలని, నామినేషన్ వేశాక అభ్యర్థితో ప్రమాణం చేయించాలని, ప్రమాణం చేసినట్లుగా ధృవీకరణ పత్రం ఇవ్వాలని, ఒక అభ్యర్థి నాలుగు నామినేషన్ సెట్ల వరకు వేయవచ్చునని, ఉదయం 11.00గంటల నుండి సాయంత్రం 3.00గంటల వరకు నామినేషన్ల స్వీకరణకు సమయమని, నామినేషన్ ఆఖరు రోజున పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా సాయంత్రం 3.00 గంటలు దాటిన తర్వాత నామినేషన్లు స్వీకరించరని తెలియజేయాలని, ఆలోపు వచ్చిన వారికి రిటర్నింగ్ అధికారి సంతకం చేసిన స్లిప్స్ అందించాలని తెలిపారు. నామినేషన్ స్వీకరణ తేది, సమయం తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థికి రూ.5వేలు, మిగతా వారికి పదివేలు ధరవాతు చెల్లించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ. భాస్కరరావు నామినేషన్ల ప్రక్రియ, చేయవలసిన పనులు, చేయకూడనివి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి. వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, తహాశీల్దార్లు పాల్గొన్నారు.



# ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకు కేంద్ర పోలీస్ బలగాల కవాతు

## –మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి



మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 25 ప్రభాతవార్త : మిర్యాలగూడ పట్టణంలో బుధవారం సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ(ఐటిబిపిఫోర్స్) బలగాలు సమస్యాత్మక ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. ఎన్నికల నియమాలలో భాగంగా చేపట్టిన ఈ కవాతు మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి ఆధ్వర్యంలో టూటూన్ సిఐ నర్సింహ్మారావు మార్గదర్శనలో టూటౌన్ పరిధిలోని ఎన్‌ఎస్‌పి క్యాంపు, సీతారాంపురం, బంగారుగడ్డ, గీతామందిర్ తదితర ప్రాంతాల్లో సాయుధులైన 46మంది కేంద్ర బలగాలు వెంటరాగా కవాతు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలో శాంతియుతంగా ఎన్నికలు సజావుగా జరిగేలా పూర్తి బందోబస్తు కల్పించామని డిఎస్‌పి కె.వెంకటగిరి తెలిపారు. ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకు కేంద్ర పోలీస్ బలగాలతో కవాతు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఉన్నన్ని సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవు : ఎమ్మెల్యే పైళ్ళ



భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : పోచంపల్లి మున్సిపాలిటీ వార్డులలో భువనగిరి శాసనసభ్యుడు పైళ్ళ శేఖర్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ప్రజలతో ముఖాముఖి కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భువనగిరి నియోజకవర్గంలో పోచంపల్లికి ఎక్కువ నిధులు కేటాయించి అన్ని వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, మౌళిక వసతులు కల్పించి పోచంపల్లి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక రాష్ట్రంతో పాటు మండలం గ్రామాలు ఎంతో అభివృద్ధికి నోచుకున్నాయన్నారు. ప్రజలకు ఏ రాష్ట్రంలో అమలు చేయలేని సంక్షేమ పథకాలు, దివ్యాంగులకు పెన్షన్‌లు, వృద్యాప్య పెన్షన్‌లు, వితంతు పెన్షన్‌లు, చేనేత త్రిఫ్టు పథకం చేనేత బంధు, భీమా వంటివి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశారని, ఇటువంటి పథకాలు ఏ రాష్ట్రంలో లేవని అన్నారు. పేద కుటుంబంలో ఆడబిడ్డ పెళ్ళి చేయాలంటే తల్లిదండ్రులు ఎంతో ఇబ్బంది పడుతున్న తరుణంలో కళ్యాణలక్ష్మి పథకం, పేదలకు గొప్ప వరం లాంటిదని అన్నారు. అనారోగ్యం భారిన పడి ఆసుపత్రి చూయించుకోలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్‌వోసీ ద్వారా మెరుగైన వైద్యం అదించి ప్రాణాలను కాపాడిన ఘనత కేసిఆర్‌దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ లింగస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు పార్టీ సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం : కోడి సుష్మ



చండూరు, 25అక్టోబర్, ప్రభాతవార్త: రైతు సేవా సహకార సంఘం చండూరు ఆధ్వర్యంలో పిపిసి చండూరు అంగడిపేట ఎస్‌సి కాలనీ ఎదురుగా ఉన్న స్థలం అనువుగా ఉన్నందున అట్టి స్థలం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు త్వరలో తేదీలను ప్రకటించనున్నట్లు,అదేవిదంగా కస్తాల,తేరట్‌పల్లి గ్రామాలలో కూడా త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుటకు నిర్ణయించినట్లు ఎఫ్‌ఎస్‌సిఎస్ చైర్మన్ కోడి సుష్మ తెలిపారు.కావున రైతు సోదరులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ఏ గ్రేడ్‌కు 2203,బి గ్రేడ్‌కు 2193ను పొందాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆరు స్కీంలే కాంగ్రెస్ విజయానికి నాంది

## చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలి – వేముల



నార్కట్‌పల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధి ప్రవేశపెట్టిన ఆరు స్కీంల పథకాలే జరగబోయే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదపడతాయని నకిరేకల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు నార్కట్‌పల్లి మండలం మాధవయుడవెల్లి , పోతినేనిపల్లి గ్రామాలలో పార్టీ జెండాను ఎగురవేసి ఇంటింటి ప్రచారంతో ప్రజలతో మమేకమై ప్రచారం నిర్వహించిన అనంతరం నిర్వహించిన సభలలో పాల్గొని మాట్లాడారు.రాష్టంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సారధ్యంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీకి చెందిన 200 మంది కార్యకర్తలు పార్టీ నాయకులు ఎన్ఆర్ఐ పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో రూపాని సందీప్, రూపాని సైదులు, రాఘవుందర్, కర్రె యాదయ్య, కర్రె నరేష్, కర్రె మహేశ్,కర్రె నవీన్, వేమిరెడ్డి సత్తిరెడ్డి, ఎడమ లచ్చయ్య,ఇప్పలపల్లి రమేశ్, రూపాని దయాకర్, ఏనుగుల శివ రెడ్డి, శంకర్ రెడ్డి, చెంబులింగం, శివాజీ, సిద్ధు , శ్రీకాంత్, మచ్చ వెంకన్న, గట్టు శ్రీశైలం, గుర్రం సైదులు, లింగస్వామి, శ్రీనయ్య, గణేష్, ఆదిమల్ల నరసింహ, ఆదిమల్ల వేణు, భీంపాక రవి, స్వామి తదితరులు ఉన్నారు వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పుల్లెంల అచ్చాలు గౌడ్, సట్టు సత్తయ్య, తెలుసూరి నర్సింహ్మా, యానాల రాంరెడ్డి, ఎస్.దామోదర్ రెడ్డి,జనిగె కనకయ్య,మట్టిపల్లి శ్రీను పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్లా స్కాం

*కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త*

కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్లా స్కాం జరిగిందని బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి పాలనలో కూరుకుపోయిందని ప్రజల సొమ్మును ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని కోటి ఎకరాల మాగానికి నీళ్లు అందిస్తామన్న కాళేశ్వరం ప్రాజెక్టు నాలుగు కోట్ల ప్రజలను మోసం చేశారని కాళేశ్వరం ప్రాజెక్టు ఫలాలు ప్రజలకు అందకుండానే నేడు మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ ప్రాజెక్టు కూలిపోయిందని ఆయన తెలిపారు. అనంతరం బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వెంకటేష్ చౌహాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. ప్రాజెక్టుల పేరుతో దోచుకోవడమే తప్ప తెలంగాణ రైతాంగానికి నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. తెలంగాణలోని నిధులన్ని ఆంధ్ర మెగా కృష్ణారావుకు మళ్లించాడని అన్నారు. ఇప్పటికైనా ఆలోచించి రాబోయే 30 రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి



అభయేందర్, నియోజకవర్గ అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్, బిఎంసిఈఎఫ్ అధ్యక్షులు రాజారావు, నియోజకవర్గ మహిళ కన్వీనర్ లలిత, మీడియా, కమ్యూనికేషన్ ఇన్‌చార్జి శేఖర్, బివిఎఫ్ మండల కన్వీనర్ మురళి, నాయకులు గౌస్, అజయ్, ప్రియాంక, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు పర్యటన

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలంలో ఈనెల 26న వివిధ గ్రామాల్లో బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ప్రగతియాత్ర నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ మండల బిఅర్ఎస్ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పర్యటన వివరాలు వెల్ల డించారు. మిర్యాలగూడ మండలం అలగడపలో ఉదయం 8గంటలకు ప్రారంభమైందని, జాలుబాబాయితండా, రాయినిపాలెం, ముల్కలకాలువ, కొత్తగూడెం, కొత్తపేట, లక్ష్మీపురం, రుద్రారం, క్రిష్టాపురం, బోట్యా నాయక్‌తండా, గూడూరు గ్రామాల్లో ప్రగతియాత్రలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిఅర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బిఅర్ఎస్ పార్టీ అభిమానులు, మహిళలు, యువకులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, గ్రామాల రైతుబంధు సమితి అధ్యక్ష, కార్యదర్శులు, బిఅర్ఎస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి అత్మహత్య

*మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 25 ప్రభాతవార్త*

అనారోగ్య సమస్యలతో మనస్థాపానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్(వడ్డెరగూడెం)లో చోటు చేసుకుంది. ఒన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపిన వివరాల ప్రకారం సూరేపల్లి కాశయ్య(55) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ ఉంటాడని, గత కొంతకాలంగా మద్యానికి బానిసై అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్యాన్‌కు ఉరి వేసుకొని అత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. మృతునికి కుమార్తె, కుమారుడులున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.






# మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం

*మాడ్గులపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*



మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన పాంపాటి సుగుణమ్మ గత కొని ్న రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులను గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ప్రవాస భారతీయులు గడ్డం పురుషోత్తంరెడ్డి, సీనియర్ నాయకుడు యరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గౌని నిరంజన్ పార్టీ శ్రేణులతో కలిసి పరామరి ్శంచారు. అనంతరం మృతురాలి కుమారులు పాంపాటి శ్రీనివాస్, పాంపాటి యాదగిరి, పాంపాటి సోమయ్యలకు రూ.5వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాంపాటి వెంకటయ్య, పాంపాటి శంకర్, పాంపాటి సతీష్, ఆంజనేయులు, నాగరాజు, సురేష్, వార్డు సభ్యులు మంగ నాగరాజు, మంగ శ్రీనివాస్, రాచూరి యాదగిరి, అంజయ్య, షేక్ రషీద్, వల్లపుదాసు అశోక్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

*గరిడేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త*



హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని గరి డేపల్లి మండలంలో ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి బుధవారం రాజినామా చేశారు. మరో నెల రోజు ల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండగా నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాం గ్రెస్ పార్టీలలో రాజీనామాల పరంపర కొనసాగుతుంది. తాజాగా గరిడేపల్లి ఎంపిపి పెండెం సు జాతశ్రీనివాస్‌గౌడ్ రాజీనామ చేయడం మండలంలో చర్చనీయాంశమైంది. రాజీనామ విషయమై ఎంపిపి మాట్లాడుతు భవిష్యత్తు కార్యాచరణ ఇంకా నిర్ణయం తీసు కోలేదని తెలిపారు.

# బిఅర్ఎస్ గెలుపు కోసం 'వారియర్స్' ప్రధాన పాత్ర పోషించాలి

## ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

*మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 25 ప్రభాతవార్త*


సాధారణ ఎన్నికల్లో మూడోసారి తన విజయం కోసం సోషల్‌మీడియా వారియర్స్ ప్రధానపాత్ర షోపించాలని మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని ఎస్‌విగార్డెన్స్‌లో బుధవారం నియోజకవర్గస్థాయి బిఅర్ఎస్ సోషల్‌మీడియా వారియర్స్ ముఖ్య ప్రజాప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు మాట్లాడుతూ సోషల్ మీడియా వారియర్స్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజాసంక్షేమ పథకాల లబ్దిదారులు విషయాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. అదే విధంగా ప్రత్యర్థుల దుష్ప్రచారాలను వెంటనే తిప్పికొట్టాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి అవాసంలో రోడ్లు, డ్రైనేజీ, వైకుంఠధామం, హరితహారం, పల్లె ప్రకృతివనం తదితర పనులు 90శాతం పూర్తి చేశామన్నారు. గ్రామాలవారీగా అభివృద్ధి, సంక్షేమంపై పూర్తి గణాంకాలతో కరపత్రాలను పంపిణి చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈనెల 31న జరిగే ప్రజా అశీర్వాదసభకు సిఎం కెసిఅర్ హాజరవుతారని, దానికి అత్యధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా సోషల్‌మీడియా వారియర్స్ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అయన కోరారు. ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ రాజకీయ లబ్ధికోసం ఫేక్‌న్యూస్ ప్రచారాలను తి ప్పి కొట్టాలని, బిఅర్ఎస్ బలంపై వి



స్తృతంగా ప్రచారం చేయాలని, సోషల్‌మీడియా వారియర్స్ నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. తటస్థంగా ఉన్న ఓటర్ల వద్దకు బిఅర్ఎస్ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు జెరిపోతుల రాములుగౌడ్, వెలిశెట్టి రామకృష్ణ, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సోషల్‌మీడియా ఇంచార్జిలు, బిఅర్ఎస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకోని వ్యక్తి ఆత్మహత్య

*కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల కేంద్రానికి బిజిలి రామాంజనేయులు మంగళవారం అర్ధరాత్రి రేకుల షెడ్‌లో ఉరేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బిజిలి రామా ంజనేయులు మంగళవారం అర్ధరాత్రి ఇంట్లో నుంచి పని ఉందని బయటకు వెళ్లి తమ రేకుల షెడ్‌లో ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తెల్లవారుజామున తన భార్య ధనమ్మ చూడడంతో అప్పటికే మృతి చెందాడు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోని దర్యాప్తు కొనసాగించారు. మృతుడి కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

# అధికారపార్టీ నాయకులు పోడుభూములకు పట్టాలు ఇప్పించకపోవటం సిగ్గుచేటు

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

మంథని మండలంలోని ఎస్టీ,నాయకపోడు కులస్తులకు పోడు భూములు ఇప్పించటంలో అధికార బిఆర్ఎస్ నాయకులు పూర్తిగా విఫలం అయ్యారని అర్హులైన వారికి వెంటనే పోడుభూములు అందించాలని సిఐటియు ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన నాయకపోడు ఎస్టీ మహిళలు బుధవారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ఎన్నికలముందు పోడు భూముల సమస్య ఉన్న ప్రాంతాల్లో తాను కుర్చీవేసుకుని కూర్చోని వారి సమస్యలనలు తీరుసా ్తనని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజన పుత్రులను మోసం చేశారన్నారు. మంథని మండలంలో బిఆర్ఎస్ నాయకులు ఒక్క గిరిజన కుటుంబానికి కూడ పోడు భూములు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కొన్నిచోట్లలో పోడు పట్టాలు ఇచ్చినను మంథనిలో ఇవ్వలేదన్నారు. 60సంవత ్సరాల నుండి సాగుచేసుకుంటున్న గిరిజన భూముల్లో అటవీశాఖ అధికారులు హరితహారం పేరుతో మొక్కలు పెడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి నాయక్‌పోడులకు ఎస్టీలకు పోడు భూములకు పట్టా ్టలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్,వేలు ్ల సురేష , సత్యం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వద సభను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే సునీత

**ఆలేరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల ఎన్నికల ప్రచార నిమిత్తం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ నివాసంలో ఆలేరు మహిళా ముఖ్య కార్యకర్తల సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలకు పెద్దపీట వేస్తున్నారని, కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు వివరించి గెలుపే లక్ష్యంగా పిలుపునిచ్చారు. రేపు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే సునీత అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్త, సునీత రమణరెడ్డి, మాజీ ఎంపీపీ కసగాల్ల అనసూయ, మాజీ డైరెక్టర్ మొరిగాడి ఇందిర, మందుల విజయ, ఆలేరు మున్సిపల్ వార్డు



మహిళా అధ్యక్షులు చిమ్మి బాగ్య, మొరిగాడి సుజాత, బొమ్మెల్ల రేణుక, చింతకింది రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## విద్యానగర్‌లో కన్నులపండుగగా దుర్గామాత శోభయాత్ర

**సూర్యాపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



పట్టణంలోని విద్యానగర్ 45వ వార్డు పాత నవతా ట్రాన్స్‌పోర్ట్ గ్రౌండ్ నందు నెలకొల్పిన దుర్గామాత విగ్రహం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వార్డు మహిళలు సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి పావని కృపాకర్ అన్నారు. దుర్గామాత ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సునీత దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం నాడు అమ్మవారి నిమజ్జనం శోభాయాత్రను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సురేందర్ నాయక్‌ను పరామర్శించిన మండల నాయకులు

**నూతనకల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గూగుల్ సురేందర్‌నాయక్ ఇటీవల కాలుకు చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని బుధవారం మండల నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చూడి లింగారెడ్డి, సర్పంచ్ కొప్పర్ల బాబు, మార్కెట్ కమిటీ సభ్యులు గాజుల తిరుమలరావు, బోల్క గంగయ్య, మధు, వెంకన్న, ఉప్పుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆలేరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎఫ్‌పీఓ డైరెక్టర్ వస్పరి స్వామి కోరారు. ఆలేరు పట్టణ కేంద్రం స్థానిక ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ ఏ రకానికి 2203, గ్రేడ్ బి సాధారణ రకానికి 2183 వరి పంటకు కనీస మద్దతు ధర ఖచ్చితంగా మీరు పొందాలంటే, ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త తాలు మట్టి పెల్లలు, రాళ్లు లేకుండా శుభ్రపరచాలని, నాణ్యత ప్రమాణాలు 17శాతం తేమను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ పద్మ, శ్రీనివాస్, ఏఈఓ శివ, అడిషనల్ సెక్రటరీ దివ్య, ఎమ్మె కళ్యాన్, తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్య కుటుంబాన్ని పరామర్శ

**పెన్‌పహాడ్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన పాలకూరి పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, మండలి పిచ్చయ్య, సుదర్శన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, జగ్గారెడ్డి, రమేస్, బోడ వెంకన్న, పాలకూరి రవి, నాగరాజు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రో కబడ్డీ పోటీలు ప్రారంభం

**చిలుకూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త ;**



మండలకేంద్రంలోని బేతవోలు గ్రామంలో ఎన్.జీ.ఎమ్ యూత్ ఆధ్వర్యంలో నిర వ్రాహిస్తున్న ప్రో కబడ్డీ పోటీలను బుధవారం సర ్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య ప్రారంభించారు. ఈ ససందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహద పడతాయని క్రీడలు నిర్వహించడం వల్ల క్రీక్రీడాకారుల మధ్య స్నేహ భావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బజ్జూరి వెంకట్‌రెడ్డి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత శోభయాత్ర

**కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త**



దసరా పండుగను పురస్కరించుకొని మండలంలో ప్రతిష్టించిన వాసవి మాత, దుర్గామాత విగ్రహాలను నవరాత్రుల అనంతరం బుధవారం మండల కేంద్రంలో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. దుర్గానగర్ కాలనీలో నిర్వహించిన వేలం పాటలో రూ.25 వేలకు కేసాని సందీప్‌రెడ్డి అమూల్య దంపతులు కళసాన్ని, రూ.8116 ఊరె నరేష్ లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్దన్, ప్రధాన కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, కోశాధికారి ధనుంజయ, లింగారెడ్డి, యుగేందర్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయాలి

**మునగాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే ప్రధాన పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో నిలబడుతున్న నాయకులు, వారి వారి రాజకీయ పార్టీలు ప్రకటించిన కామన్ ఎన్నికల మేనిఫెస్టోతో పాటు కోదాడ నియోజకవర్గ, లోకల్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయాలని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు.



## ఉత్సవాల్లో పాల్గొన్న ఐపీఎస్ అధికారిని సన్మానించిన తిరుమల బ్యాంకు చైర్మన్

**రాజాపేట ప్రభాతవార్త:**



కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరం ఆలయ శాశ్వత అధ్యక్షులు తిరుమల బ్యాంకు చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్ గుప్తా దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం హైదరాబాద్ నార్త్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఐపీఎస్ అధికారిని చందన దీప్తి జ్ఞాపికతో సత్కరించి అభినందించారు. హైదరాబాద్ బేగంపేట ప్రకాష్‌నగర్ ప్రాంతంలో రామ్ లీలా కాటర్ రావణ దహన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి విస్తృతప్రచారం

మోటకొండూర్, ప్రభాతవార్త :

గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మళ్ళీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి, గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అనంతుల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ కొనతం కొంతం చంద్రశేఖర్, వెంకటేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుగ్గ శ్రీనివాస్, రేగు రమేష్, భూమండ్ల శ్రీనివాస్, బాల్ద వెంకటేష్, బాల్ద సిద్ధులు, భూమండలన బంగారి, కొరటికంటి భాస్కర్, బాల్ద రాజు, బుగ్గ సిద్దులు, బుగ్గ శ్రీకాంత్, వంగ శివకుమార్, దయ్యాల పాండు, జీవలికపల్లి



రాములు, వస్పరి శ్రీకాంత్, బోట్ల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆత్మకూరు ఎంపీడీవోగా ఎం.డీ.నిరంజన్

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీ.యాదగిరి సెలవులపై వెళ్లనందున ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వలిగొండ మండల ప్రజాపరిషత్ సూపరింటెండెంట్ ఎం.డీ.నిరంజన్ పరిపాలన సౌలభ్యం కొరకు ఎంపీడీవో పూర్తి అదనపు బాధ్యతలను చేపట్టారు.

# వంగాల స్వామిగౌడ్‌కు ప్రముఖుల నివాళి

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని నెమలికాల్వ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త సీనియర్ రాజకీయ నాయకుడు వంగాల స్వామిగౌడ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. స్వామిగౌడ్ 10 జూన్ 1951లో రామన్నపేటలో జన్మించారు. ప్రాథమిక విద్య రామన్నపేటలో చదువుకుని, ఇంటర్, డిగ్రీ హైదరాబాద్‌లో చదివారు. ఆయనకు ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. 1984లో తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి 6 సంవత్సరాలు జిల్లా పార్టీ పగ్గాలు చేపట్టారు. గతంలో హుజూర్‌నగర్ శాసనసభ్యుడిగా పోటీ చేసి ఓడిపోయారు. 1992లో మిర్యాలగూడ నుండి ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి చొరవతో 1994లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం 7 సంవత్సరాలు ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సేవలందించారు. బుధవారం స్వగ్రామం నెమలికాల్వలో జరిగిన అంత్యక్రియలకు కూదూర జానారెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, చెరుకు సుధాకర్, మాజీ జస్టిస్ వంగాల ఈశ్వరయ్యగౌడ్‌లు ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వంగాల స్వామిగౌడ్ అంత్యక్రియలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కలుసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనంద పరవశ్యం చెందారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, వంగాల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్న బీర్ల అయిలయ్య సతీమణి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలో ఆరో వార్డులో గడపగడపకు ప్రచారంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐదు వార్డు కౌన్సిలర్ వాణి భరత్ గౌడ్ సీనియర్ నాయకులు కాటబత్తిని ఆంజనేయులు నేత ఆరవ వార్డు కౌన్సిలర్ బిట్టు హరీష్, సరోజ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహా గౌడ్ ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ కోర్టును ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ గుత్తా

చిట్యాలరూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన గాంధీగుడి సమీపంలో చిట్యాల పురపాలికకు చెందిన దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు శీలా సత్యనారాయణ కుమారులు అభిలాష్, వేణు నూతనంగా ఏర్పాటు చేసిన జాయ్ ఫుడ్ టమ్మీ ఫుడ్ కోర్టును బుధవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఫుడ్ కోర్టు స్టాళ్లను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచి మర్రి జలెందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నార్మక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తేరటపల్లి హనుమంతు, చందా రవీందర్, రంగా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య పాల్గొన్నారు.

# బిజెపి జన గర్జన సభను విజయవంతం చేయండి

మోత్కూర్, ప్రభాతవార్త:



బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 27శుక్రవారం సూర్యాపేటలో జరుగు భారీ జన గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మోత్కూర్ మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య కోరారు. బుధవారం మోత్కూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..బిజెపి తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం రామచంద్రయ్యను జిల్లాలోని బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యేలను గెలిపించాలని సూర్యాపేటలోని కొత్త వ్యవసాయ మార్కెట్లో భారీ జనగర్జన బహిరంగ సభను ఏర్పాటుచేసి సూర్యాపేట గడ్డను కాషాయపు మయము చేసి భారీ జన సమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ జన గర్జన సభకు ముఖ్యఅతిథిగా కేంద్ర హోం మంత్రి అమీషా పాల్గొంటున్నారని కావున ఈ జన గర్జన సభకు మోత్కూరు ప్రాంతం నుండి పదివేల మందిని హాజరైనట్లు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆరేశ్రీను, ఎడ్ల రాము మహేశ్వరం, సంజీవ పద్మ, చేకూరి మల్లేష్, కందుకూరి ప్రకాష్, బత్తుల యాదగిరి. నిలిగొండమత్స్యగిరి శంబయ్య గౌడ్. హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రామాజీపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఇంటింటా ప్రచారం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలో బుధవారం సర్పంచ్ తిరుమల రమేష్, బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించి, కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట ఎన్నికల ఇంచార్జి సీసా నర్సింహులు, గ్రామశాఖ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మొగిలిపాక రామచందర్, బూత్ ఇంచార్జి ఆరె స్వామి గౌడ్, కల్లూరి రఘుపతి రెడ్డి, గడ్డం దేవేందర్, కొండపురం ఆంజనేయులు, జాగిళ్లపురం ఆంజనేయులు, ముక్క ఆనందం, బండారి పరుషురాములు, మొగిలిపాక భాస్కర్, బొట్టు కిరణ్, మొగిలిపాక మహేందర్, యాట పరుషురాములు, ఐలయ్య, నమిలే రమేష్, దేవనూరి రమేష్, ప్రకాష్, మహేష్, అశోక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి ఎన్నికల ప్రచారం

కట్టంగూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలో గురువారం నకిరేకల్ శాసనసభ్యులు, బిఆర్ఎస్‌పార్టీ బలపర్చిన అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎమ్మెల్యే చిరుమర్తి తొలుత ఉదయం 7గంటలకు కలిమెరలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, అనంతరం పరడ, నారగూడెం, నల్లకుంటబోళ్ళ, ఈదులూరు, పందెనపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర

కట్టంగూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలకేంద్రంలో దుర్గాదేవి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా పూజలందుకున్న అమ్మవారిని ఘనంగా ఊరేగింపును నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీలక్ష్మినారాయణస్వామి దేవస్థానం ఆ దేవికి 9రోజులు పూజలు చేసి నేడు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు కొలాటాల ద్వారా ఊరేగింపును కన్నులపండువగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాస్‌శర్మ, అశ్విన్‌శర్మ, ఇల్లెందుల గోపీనాథ్, ఒరుగంటి



రమేష్, కోమటి భాస్కర్, రెడ్డిపల్లి సైదులు, కాపుగంటి గోపి, కాపుగంటి నరేష్, యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

# దివ్యాంగ దంపతులకు చలసాని ఫౌండేషన్ చేయూత

## రూ.20 వేల ఆర్థిక సహాయంతో భరోసా

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త

దంపతులిద్దరు దివ్యాంగులై ఎలాంటి పనులు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటూ ఆర్థికంగా కడు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్న మండలంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన దివ్యాంగ దంపతులు కోట కరుణాకర్ శైలజలకు మేమున్నామంటూ ముందుకు వచ్చి చలసాని ఫౌండేషన్ అధినేత చలసాని రాజీవ్, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు చలసాని శ్రీనివాసరావులు బుధవారం రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేసి భరోసా కల్పించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా చలసాని ఫౌండేషన్ అధినేత రాజీవ్ మాట్లాడుతూ నిరుపేదలకు, నిరుపేద విద్యార్థులకు, దివ్యాంగులకు, అనాథలకు,సమాజంలో అట్టడుగు బడుగు బలహీనవర్గాల వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం



దిర్శించర్ల బాపిస్ట్ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. వీరి వెంట జడ్పిటిసి రాపోలు నర్సయ్య, సత్తార్, రాపోలు వినోద్, కుర్రి వెంకన్న, కోట నాగయ్య, రాపోలు మనోహర్, చామకూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాల పేరుతో దోపిడి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## నియోజకవర్గ బిజెపి నాయకురాలు శ్రీలతరెడ్డి

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త

కేం ద్రంలో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి సంక్షేమ పథకాలు చేపడుతుండగా రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం పేరుతో దోపిడీ చేస్తుందని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిజెపి నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి ఆరోపించారు. ఆమె బుధవారం నేరేడుచర్లలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఈనెల 27వ తేదీన సూర్యాపేట జిల్లా కేం ద్రంలో కే ంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జనగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని పట్టణ, మండల అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, ప్రతిపాటి విజయ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ స్థాయి సమావేశంలో పాల్గొని నేరేడుచర్ల పట్టణం నుండి పొదిల అశోక్, మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన యడవెల్లి సందీప్‌లను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత తొమి ్మదిన్నర సంవత్సరాలుగా దోపిడి పాలన కొనసాగుతుందన్నారు. టిఎస్‌పిఎస్సీ నోటిఫికేషన్లభర్తీ చేయడంలో విఫలం చెందిందని విమర్శించారు. గ్రూప్ పేపర్ల లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో



చెలగాటమాడుతుందన్నారు. తెలంగాణ ప్రజలకుభరోసా కల్పించడానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 27న సూర్యాపేటలో బహిరంగ సభ నిర్వహిస్తున్నందున మహిళలు, నిరుద్యోగులు,రైతులు, ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కొణతం లచ్చిరెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి కొణతం నాగిరెడ్డి, శక్తి కేంద్ర ఇంఛార్జ్‌లు, బూత్‌స్థాయి ఇంఛార్జ్‌లు, బిజెపి నాయకులు ఊర్మిల రామ్మూర్తి, తాళ్ల నరేందర్‌రెడ్డి, జూలూరి అశోక్,ఎల ్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలకేంద్రాల్లో ఫంక్షన్‌హాల్స్ ఏర్పాటు అభినందనీయం

## జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి

కట్టంగూర్,అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలకేంద్రాల్లో ఫంక్షన్‌హాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కలిమెరరోడ్డులో పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్-అలివేలు దంపతులు ఏర్పాటుచేసిన బి.ఎన్.గౌడ్ ఫంక్షన్‌హాల్‌ను రేగట్టె స్థానిక జడ్పీటిసి తరాల బలరామ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్‌రెడ్డి మాట్లాడుతూ దినదినాభివృద్ది చెందుతున్న కట్టంగూర్‌లాంటి పట్టణాల్లో నూతనంగా ఫంక్షన్‌హాల్‌ను ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చిన పెద్ది బాలనర్సింహగౌడ్‌ను అభినందించారు. అదేవిధంగా పెద్ది ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవాకార్యక్రమాలను ఈ సందర్భంగా మల్లిఖార్జున్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, మల్లారం సర్పంచ్ దాసరి సంజయ్‌కుమార్,గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లియాదయ్యగౌడ్,బిఆర్ఎస్‌టౌన్ అధ్యక్షులు చౌగోని జనార్దన్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను,చిన్నారులు పెద్ది శివచరణ్‌తేజ,పెద్ది హిమబిందు, నాయకులు అంతటి గోపాల్, రాచకొండ యాదయ్యగౌడ్,నోముల వెంకటేశ్వర్లు,కొంపల్లి లక్ష్మయ్య,పోగుల అంజయ్య,మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నరసింహ,తండు నాగయ్య,అంతటి సతీష్,అంతటి రాము,ఎరుకల మల్లేష్,అంజన్ కుమార్, వార్డుసభ్యులు అంతటి నాగమణి నగేష్, ఐతగోని సునీత సైదులుగౌడ్,రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, చెరుకు రామన్న,పెద్ది శైలేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

# వేలుపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరికలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వేలుపల్లి గ్రామం నుండి బిజెపి గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి గుగులోత్ దూప్ సింగ్, బీజెపి గ్రామశాఖ అధ్యక్షులు అప్పయ్య, వార్డు మెంబర్లు కడెం శ్రీను, బరిగె బాలేష్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రేఖ్యా నాయక్, జంగయ్యలతో పాటు సుమారు 100మంది నాయకులు, కార్యకర్తలను ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..దళిత సీఎంతో పాటు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని చెప్పి కెసిఆర్ ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో మూడులక్షలు ఇస్తామని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నరని బీర్ల ఐలయ్య అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పి ఏర్పాటు చేసుకున్న ఏ ఒక్క పని సహకారం కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కేసిఆర్ తన కుటుంబంలో మాత్రం అందరికీ పదవులు కట్టబెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్



ధనావత్ శంకర్ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు భుక్యా రాజారాం నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు రాజాలు గౌడ్, నరేందర్, గుండా ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు సిద్దు, బొట్టు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




# తవిడిశెట్టి కుటుంబాన్ని ఓదార్చిన ఆర్యవైశ్యులు

మేళ్ళచెరువు అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో బుధవారం జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు, సంఘ ముఖ్య నాయకులు, స్థానిక పెద్దశెట్టి తవిడిశెట్టి నాగేశ్వరరావుతల్లి కాంతమ్మ (96) మృతి చెందింది. ఈ సందర్భంగా వందలాది మంది జిల్లా ఆర్యవైశ ్య సంఘాల పెద్దలు, స్థానిక ఆర్యవైశ్య కుటుంబాలు తవిడిశెట్టి కుటుంబాన్ని ఓదార్చారు. కాంతమ్మ అంతిమయాత్ర అంత్యక్రియల కార్యక్రమాలలో భారీ సంఖ్యలో బంధు మిత్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా ఏకాదశి అభిషేకములు,

మేళ్ళచెరువు అక్టోబర్ 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు లింగేశ్వరస్వామి వారి ఆలయంలో బుధవారం ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, విశేషపూజలు, హారతులు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసి.గుప్త వర్ధంతి

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త



వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా వర్ధంతిని నేరేడుచర్లలో బుధవారం వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైస్ మిల్లర్ ్స అసోసియేషన్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం అంతర్జాతీయ వాసవిక్లబ్ మాజీ అధ్యక్షుడు తాడిపత్రి వెంకటరావు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఇంటర్నేషనల్ క్లబ్ ఆదేశం మేరకు క్లబ్ సభ్యులకు శ్రీవిజయ కంప్యూటర్ ల్యాబ్ అధినేత ఎన్.రవీంద్రరావు ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూప్ ఇన్ టెస్ట్‌లను చేశారు. ఈ కార్యక్రమాల్లో వాసవి వనితాక్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు, కోశాధికారులు పొలిశెట్టి అశోక్, ఈగ భాగ్యలక్ష్మి,మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, ఊట్కూరి నటరాజ్, మురారిశెట్టి రమేష్, జూలూరు అశోక్, తడకమళ్ల పరమేశం, పాల్వాయి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## వేముల వీరేశం

చిట్యాలరూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

భాజపా, భారాసలతో తెలంగాణకు ఒరిగిందేమీ లేదని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం చిట్యాల మండలంలోని ఆరెగూడెంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను వివరిస్తూ ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామాల్లోని పేదలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అనంతరం ఆ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, ఆరెగూడెం, పెద్దకాపర్తి గ్రామశాఖ అధ్యక్షుడు నాగంపల్లి కిషోర్, నీలకంఠం లింగస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అంతటి వెంకటేష్ గౌడ్, నాయకులు ఆవుల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

అడ్డగూడూరు ప్రభాతవార్త:
రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ గెలిపించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండలంలోని వెల్దేవి, అజింపేట, కొండపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిఆర్ఎస్ మ్యానిఫెస్టోలో అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం పెయార్ పవర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ తీపిరెడ్డి మెగారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ విష్ణువర్ధన్ రావు సర్పంచులు పిల్లి శ్రీకళ సుందర, బొమ్మగాని ప్రవళిక మల్లేష్‌గౌడ్. ఇటికాల కుమారస్వామి, ఎంపీటీసీ బట్ట చిన్న వెంకటయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కుభం సోమయ్య, కన్నెబోయిన ఏలెందర్, గొలుసుల యాదగిరి, నాయకులు మహేంద్రనాథ్, సత్యం గౌడ్, బాబు మహాజన్, జగన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# కేసిఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి అధ్యక్షతన టిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ..ఈనెల 29వ జరిగే భారీ బహిరంగ సభకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్, గాల్రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పిటీసీ జెల్లా భిక్షపతి గౌడ్ ఆడేపు శ్రీశైలం, కొమ్ము పాండు, గోపగాని యాదగిరి గౌడ్, వస్పరి విష్ణు, పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసింహులు, గుంటి కృష్ణ, చింతల సంపత్, ములుగు సోమలింగం, నీరటి బాల నరసయ్య, మెండు వెంకట్ రెడ్డి, పుష్పాల నరసింహులు, తోకల నరసింహులు, ఎస్కె కరీం కోండం రాజు, ధర్మేందర్ సింగ్, మహిపాల్ పెంటపర్తి రవీందర్ రెడ్డి, రేకులపల్లి మహిపాల్ రెడ్డి, కనకుంట్ల వైకుంఠం, బొంగోని ఉప్పలయ్య గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, పెరుమాండ్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది

## - కాంగ్రెస్ కౌన్సిలర్ పెండ్రు రమ

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాలవారికి పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. బుధవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పట్టంలోని శ్రీపాదకాలనీలో మహిళల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలు పేదవారికి ఎంతో ఉపయోగపడుతాయని మహాలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళకు రూ.2,500, స్థలం ఉన్నవారికి ఇల్లుకట్టుకోవటానికి రూ. 5లక్షలు, చేయూత ద్వార విద్యార్థులకు ఆర్థిక భరోసా అదేవిధంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణ లాంటి అనేక పథకాలను ప్రభుత్వం వచ్చిన వందరోజుల్లో అమలు చేస్తుందన్నారు. మంథని లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని శ్రీధర్‌బాబు మంచి స్థానంలో ఉంటాడని ఆమె అన్నారు. శ్రీపాదకాలనీలోని సమస్యలన్నింటిని ప్రభుత్వం రాగానే పరిష్కారం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు లైశెట్టి రజిత, హుస్నే నీబీ, మాజీ వార్డుసభ్యుడు ఆకుల శ్రీనివాస్, ఉరగొండ గణేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మేనిఫెస్టో నమ్ముతూ రైతులు, యువకులు భారీఎత్తున కాంగ్రెస్ చేరికలు

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన లవారం బుడిగే పెంటయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు బింగి రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రఘునాథపురం గ్రామానికి చెందిన రైతులు ఋణమాఫీలో నిరాశే మిగిలించారని రైతులు పంటను సరైన సమయంలో కొనుగోలు చేయలేకపోయిన రైతుబంధు సరిలేకపోయే ఎరువు సమయంలో సరఫరచేలేకపోయారని ధరనిపేరుతో అష్ట కష్టాలు పెట్టి రైతుల భూములను తరమరులు చేస్తూ నరకం చూపిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ రైతులకు అనుగుణంగా ప్రవేశపెట్టారని కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువకులు బిఆర్ఎస్ పార్టీ పెట్టిన మ్యానిఫెస్టులో విద్య ఉద్యోగాల గురించి ఊసేలేదని నిరాశ చెందిన యువతకు రైతులు కలిసి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో సమారు 150మంది టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారిని రఘునాథపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ స్వాగతం తెలిపారు.



# కెసిఆర్ పాలనకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్‌లో చేరికలు

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణలో సిఎం కెసిఆర్ సంక్షేమ పాలనకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం 6వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అంతర్గాం మండల నాయకుడు మద్ది బాపు గౌడ్ బిఆర్ఎస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూక రాజు, గీట్ల శంకర్ రెడ్డి, మద్ది వెంకటేష్, కుర్ర రిషి తదితరులున్నారు.

# ముస్తాబైన కెసిఆర్ ఆశీర్వాద సభ

## స్వచ్ఛందంగా 80 వేల మంది వచ్చే యోచన

మునుగోడు అక్టోబర్ 25 ప్రభాతవార్త
నేడు మునుగోడు మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్డులో నిర్వహించే కెసిఆర్ ప్రజా ఆశీరా ్వద సభ అన్ని హంగులతో ముస్తాబైందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం సభ స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని గ్రామాలనుండి స్వచ ్ఛందగా 80వేల పై చిలుకు ప్రజలు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయనున్నారు. తెలంగాణ ఉద్యమాల సారధి,రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సభలో మునుగోడుకు ఇచ్చే హామీలకోసం ఎదురు చూస్తున్నారన్నారు. గ్రామాలనుండి తండోపతండాలుగా ప్రజలు కెసిఆర్ మాటలను వినడం కోసం వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చామన్నారు. కెసిఆర్ ఆశీర్వాద సభతో ముచ్చటగామూడవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందుతానానని ఆశాభావ o వ్యక్తం చేశారు. ఈ కార్ ్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి,నాయకులు పాల్వాయి గోవర్ధనరెడ్డి, పొలగోని సైదులుగౌడ్, దుబ్బ రాజశేఖర్, ఐతగాని విజయ్‌కుమార్ తదితరులున్నారు.





# రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవిందర్‌కుమార్**

*పెద్దఅడిశర్లపల్లి,అక్టోంబర్25,ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమ ంత్రి కేసీఆర్ చేస్తు న్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షలు. ఎమ్మెలే ్య రమావత్ రవీందర్‌కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డిలు అన్నారు.బుదవారం నాడు వ ం డ ు ల ం ల ో మాదాపుర ం.బీమనపల్లి,ఘనపురం గ్రామాలలోని వివిధ పార్టీలకు చెందిన సుమారుగా 120 మంది కుటుంబాలు ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్గూరి వల్లపురెడ్డి ఆద్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమా పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారు.ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వెల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సి ంహ్మా,సర్పంచుల ఫోరం అద్యక్షులు మునగాల అంజిరెడ్డి,కోదండపుర ం ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్, బీఆర్ఎస్ రా ష్ట్ర నాయకులు భీల్యానాయక్, జిల్లా నాయకులు ముత్యంరావు, ముచ్చర్ల శ్రీకాంత్, పాల్వాయి రంగారెడ్డి,తేరా మణిపాల్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు శీలం శేఖర్‌రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పద్మజగన్,

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన మైలపల్లి పుల్లారావు(50) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అయన వెంట సర్పంచ్ దాములూరి రంగారావు, మాజీ సర్పంచ్ బండ్ల మట్టయ్య, మైలపల్లి వెంకటేశ్వర్లు, సాధినేని శ్రీనివాస్‌రావు, మైలపల్లి మోహన్‌రావు, సతీష్‌లున్నారు.

## రైతుల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే చిత్తశుద్ధి ఉంది

**- లిఫ్ట్ మరమ్మతులలకు రూ. 1 కోటి 12 లక్షల ప్రభుత్వంచే మంజూరు**

**- లిఫ్ట్ మరమ్మతులు పూర్తి కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

**- రైతుల పట్ల చిత్తశుద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంది**

*చింతలపాలెం అక్టోబర్ 25 ప్రభాతవార్త*

రైతుల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే చిత్తశుద్ధి ఉందని బుధవారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోర్తాల వెంకటరెడ్డి విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలపరిధిలో ఉన్న వెల్లటూరు శివగంగ లిఫ్ట్ పథకం పైపులైన్ రిపేర్ పూర్తికావడంతో మండలంలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు పూర్తయి లిఫ్ట్ ద్వారా నీరు విడుదల చేయడంతో రైతులు పంటపొలాలను తడుపుకుంటున్నారన్నారు. రైతుల పంటలు ఎండిపోవడం చూడలేక పైపులైన్, మోటార్లు రిపేర్‌కు హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి రూ. కోటి 12 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. వరా ్షలు లేక పంటలు ఎండిపోతున్న సమయంలో లిఫ్ట్ మరమ్మతులు చేయించి నీరు అందించి ఎమ్మెల్యే సైదిరెడ్డికి రైతులపై ఉన్న ప్రేమ మరోసారి నిరూపించుకున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యేగా ఉన్న ఉత్త మ్‌కుమార్‌రెడ్డి నిర్లక్ష్యం వలన కాంట్రాక్టర్లు పైసలకు కక్కుర్తి పడి నాణ్యత పాటించకుండా పైపులైన్ కింద సరైన మోతాదులో ఇసక, కంకం,సిమెంట్ లేకుండా తూతూ మంత్రంగా పనులు చేయడం వలన మోటార్లు వేసిన ప్రతీసారి పైపులు పగిలి నష్టం జరుగుతుందన్నారు. రైతుల పంటలు ఎండిపోకుండా సమస్య పరిష్కారం కోసం కృషి చేయాల్సి ంది పోయి ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు రాజకీయంగా ఆలోచించడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు.

## జనగర్జన సభను విజయవంతం చేయాలి

*నడిగూడెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త*

ఈ నెల 27న సూర్యాపేటలో జరిగే జనగర్జన సభను విజయవంతం చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ అన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సభకు ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో బిజెపికి అనుకూల పవనాలు వీస్తున్నాయని సంకినేని వెంకటేశ్వరరావును గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా కృషి చేయాలన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు జనగర్జన సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. లక్ష మందిని సభకు తరలించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులయ్యారన్నారు. బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు.

## కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

*నడిగూడెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి అన్నారు. నలమాద పద్మావతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం చేస్తుండగా స్వచ్చంధంగా ముందుకు వచ్చి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులు అధికారంలోకి రాగానే అమలు చేయడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.

## పార్టీ పటిష్టతకు పనిచేసే వారికి టిక్కెట్లు ఇవ్వాలి

*నడిగూడెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గంలో బిజెపి పార్టీ పటిష్టతకు కృషి చేసే వారికి టిక్కెట్ ఇవ్వాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. ఒర్సు వేళంగిరాజు నియోజకవర్గంలో కార ్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. గుర్రంపోడు భాదితుల సమస్యల పరిష్కారానికై ఆ ందోళన చేపట్టి కేసుల పాలై జూలుకు వెళ్లి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గంలో బిజెపి ఓటర్ల శాతాన్ని పెంచడంలో వేళంగిరాజు ఎంతగానో కృషి చేశారన్నారు. కరోనా సమయంలో నిత్యావసర సరుకులు, మాస్కులు, మందులు ఉచితంగా పేదలకు పంపిణీ చేశారన్నారు. కోదాడ నియోజకవర్గం నుండి బిజెపి తరపున పోటీ చేసేందుకు ఆయనకు టిక్కెట్ ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కోరారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

*డిండి, అక్టోబర్ 25, ప్రభాతవార్త*

డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంో ఈ 19మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పాటైన విషయం విదితమే. అందులో భాగంగా చాత వెంకటేశ్వర్లు మరణించటం తో ఆ కుటుంబానికి బుధవారం కమిటీ సభ్యులు రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం,నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యుమ్, కొర్ర మధు, దుబ్బ రవి, గౌస్ ,గుర్రం శేఖర్,కటికర్ల లింగం, పులిజాల రమేష్, చింతపల్లి నరేష్, కటికర్ల లింగమయ్య, నూకం అంజనేయులు, బికుమండ్ల రంగయ్య, శ్రీపతి రావు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

## కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*



బిజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన చిలుకూరు శ్రీనివాస్ నియమితుడయినట్లుగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపాడు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు కణగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, నూనె సులోచన, కనగాల వెంకటరామయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.

## ఖానాపురంలో ఘనంగా దుర్గాదేవి శోభా యాత్ర

**-భాజాభజంత్రీలు, నృత్యాలతో ఊరేగింపు**

*అనంతగిరి ప్రభాతవార్త:*



అనంతగిరి మండలం పలు గ్రామాలతో పాటు ఖానాపురం గ్రామంలో గ్రామ ఎంపీటీసీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలోని కననదుర్గమ్మ కమటీ నిర్వహించిన శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిదిరోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి విగ్రహాన్ని బుధవారం కిష్టాపురం పాలేరు వాగులో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, మంగళ హారతులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జనానికి బయలుదేరే ముందు కమిటీ సభ్యులు దుర్గామాత విగ్రహాం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం, డీజే, నృత్యాలతో అమ్మవారు ఊరేగింపును హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

*అనంతగిరి ప్రభాతవార్త:*



తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీహరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48రోజులపాటు భక్తులకు నిత్య అన్నదానం ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి అన్నారు. బుధవారం జరిగిన అయ్యప్ప స్వామి అన్నదాన కార్యక్రమంలో యరసాని రవి, గరిడేపల్లి ఉపేందర్, వెంకటేష్, అయ్యప్పస్వామి దీక్ష స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాపై గట్టి నిఘా

## బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి

## కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

**సూర్యాపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన ఎన్నికలను నేపథ్యంలో కలెక్టర్ ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, బ్యాంకు ట్రాన్సాక్షన్స్ మానిటరింగ్ సెల్‌లను ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు యస్. పి నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డితో కలసి జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ సెంటర్ ద్వారా మీడియాకు అంధించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిపై తక్షణమే స్పందించడం జరుగుతుందని అలాగే షాటిలైట్ చానెల్స్‌లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ



పేపర్‌లు, టెలివిజన్ చానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడయా, సంక్షిప్త సందేశాలు, ఎంసీఎంసీ నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు పౌర సంబంధాల అధికారి ఏ రమేష్‌కుమార్, డీఐడీఎం బాపూజీ, ఈఐఈ మల్లేశం, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటే వేయాలి : జిల్లా కలెక్టర్





**బీబీనగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే సూచించారు. బుధవారం బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో కేంద్ర బలగాలతో స్థానిక పోలీసులు కలిసి నిర్వహించిన పోలీసు కవాతులో ఆయన డిసిపి రాజేష్ చంద్రతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా పోలీసు శాఖ, పిఆర్‌పిఎఫ్ బలగాలతో భద్రత కల్పిస్తామన్నారు. ఎన్నికల సందర్బంగా వర్గ విభేదాలు, శాంతి భద్రతలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిబంధనలను ఎవ్వరైనా అతిక్రమిస్తే సి విజిట్ ఆఫ్ ద్వారా ఫిర్యాదు చేయాలని, వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారంపై అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు, జి.వీరారెడ్డి, ఆర్డిఓ అమరేందర్, జగన్మోహన్ ప్రసాద్, ఎసిపి వెంకట్‌రెడ్డి, తహాశీల్దార్ శ్రీధర్, ఎంపిఓ స్వాతి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, గ్రామీణ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ యుగేందర్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

# దేశంలో సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే జరిగింది : మాజీ మంత్రి జానారెడ్డి

**వలిగొండ, ప్రభాతవార్త :** భారతదేశంలో సబ్బండ వర్గాలను గుర్తించి అభివృద్ధికి బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అని మాజీ మంత్రి కూదూరు జానారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. 65-70 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని పరిపాలించిందని, అప్పుడే ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించిబీసీ మండల్ కమీషన్‌తో రిజర్వేషన్ కల్పించిందని కాంగ్రెస్ పార్టీనే అని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ పాలించిన రాష్ట్రంలో అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాల కోసం రూ.70వేల కోట్లు అప్పు చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 9 సంవత్సరాల కాలంలో రూ.5.5లక్షల కోట్ల అప్పు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బెట్టరా .. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టరా అని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం, రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, ఆహార భద్రత, అటవీ భూముల హక్కుల చట్టం ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పాలనలోనేనని అన్నారు. 2004వ సంవత్సరంలో దేశంలోనే 5లక్షల మెగావాట్ల కరెంటు ఉత్పత్తి అయితే రాష్ట్రంలో రైతులు పంట నష్టం పోకుండా ఉండేందుకు ఉచితంగా 7,9 గంటల ఉచిత కరెంటు ఇచ్చి పంటలను కాపాడిందని అన్నారు. భువనగిరిలో 25 సంవత్సరాల క్రితం ప్రతి గ్రామానికి కరెంటు అందించింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తుచేశారు. ఆహార భద్రత కార్డులు రూ.3,2లకే కిలో బియ్యం సరఫరాచ ఏశారని, ఇప్పుడు మాత్రం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం ఏమీ ఇవ్వడం లేదని ప్రజలకు తెలుసునని అన్నారు. అటవీ భూముల హక్కుల చట్టం లేకుంటే ఇప్పుడు పోడు భూములు పంచేవారా ప్రజలు గ్రహించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నేను వలిగొండకు వస్తే నాపై రాళ్ళు, చెప్పులు విసిరారని,



అప్పుడు వారిని అరెస్టు చేయించానని, ఇప్పుడు ఏ చిన్న సమస్యలపై ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే అరెస్టు చేసి నిర్భంధం చేయడం ప్రజలు చూస్తున్నారని అన్నారు. అప్పుడు మేము అరెస్టు చేయలేమా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పొరపాట్లు చేయదని, నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని అన్నారు. రాబోయేది రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీపీ నూతిరమేష్, బత్తిని లింగయ్య, సహదేవ్, సైదులు, నాగేష్, కుంభం శ్రీరాంరెడ్డి, పల్లెర్ల రాజు, బద్ధం జీవరెడ్డి, బొళ్ళ శ్రీనివాస్, బెలిగే నాగేశ్వర్, కాసుల వెంకన్న, పలుసం సతీస్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో దుర్మార్గపు పాలన

# అంతమే లక్ష్యం

- కెసిఆర్ ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత
- బిజెపికి రాజీనామా చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి



**నల్లగొండ ప్రభాతవార్త :** కెసిఆర్ కుటుంబ దుర్మార్గపు పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలనే నా ఆశయం అని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు స్క్రీనింగ్ కమిటి చైర్మన్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేసిన సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష కుటుంబ పాలన నుండి విముక్తి మరో ఐదు వారాల్లో నెరవేరుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంది. ప్రజలు మార్పును కోరుకుంటున్నట్లు స్పష్టం అవుతుందని తెలిపారు. ఏడాదిన్నర క్రితం తెలంగాణలో అధికార బిఆర్ఎస్‌కు ప్రతా ్యమ్నాయంగా ఎదిగిన బిజెపి, ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో కొంత డీలా పడిందన్నారు. తెలంగాణ ప్రజలు అధికార బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ కావాలని భావిస్తున్నారన్నారు. అందుకే నేను కూడా తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. తెలంగాణలో అవినీతి అరాచక నియంతృత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడే శక్తి భారతీయ జనతా పార్టీకి ఉందని భావించి 15 నెలల క్రితం మునుగోడు ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన విషయం అందరికీ తెలిసిందే. గత ఏడాది అక్టోబర్ నెలాఖరున మునుగోడు అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలలో ప్రదాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా ఆశీస్సులతో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి అధికార బిఆర్ఎస్ ఓడించినంత పని చేశాను అని పేర్కొన్నారు. ఒక రాజకీయ యుద్ధం మాదిరిగా జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ 100 మంది ఎమ్మెల్యేలు, మరో 100 మంది సీనియర్ నేతలను ప్రచారంలోకి దింపి వందల కోట్లు ఖర్చు చేసి భారీ స్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడినప్పటికీ స్వల్ప తేడాతో నెగ్గి నైతికంగా ఓడిపోయిందని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో నా విజయం కోసం ప్రయత్నించిన బిజెపి నేతలు, కార్యకర్తలు శ్రేయోభిలాషులందరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. అవినీతితో మునిగిన కెసిఆర్ సర్కార్‌పై కేంద్రం చర్యలు తీసుకుంటుందన్న తెలంగాణ ప్రజల కోరిక నెరవేరక పోవడంతో రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతూ వచా ్చయి. అధికార బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపి ఎదగలేకపోవడంతో ఆ స్థానంలోకి కాంగ్రెస్ వచ్చింది అని గుర్తుకు చేస్తూ సకల జనుల పోరాటంతో సాకారమైన ప్రత్యేక తెలంగాణ పదేళ్ల కెసిఆర్ సర్కార్ అరాచక పాలనతో గాడి తప్పిందన్నారు. అధికార మార్పును కోరుకుంటున్న తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే నేను కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నానని స్పష్టం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో బిజెపికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా నాకు నియంతృత్వ కెసిఆర్ సర్కార్‌పై యుద్ధం చేసే అవకాశం కల్పించిన బిజెపికి ధన్యవాదాలు తెలిపారు. కెసిఆర్ సర్కార్‌పై యుద్ధం చేయాలని ప్రోత్సహించిన కేంద్ర మంత్రి అమిత్ షాకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనల మేరకు పార్టీ మారాలని నేను తీసుకున్న నిర ్ణయాన్ని బిజెపి పెద్దలు అర్థం చేసుకుంటాని ఆశిస్తున్నానన్నారు. నాడు కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి చేరినా, నేడు బిజెపి నుండి కాంగ్రెస్‌లోకి మారుతున్నా లక్ష్యం మాత్రం ఒకటేనని కెసిఆర్ కుటుంబ అవినీతి, అరాచక, అప్రజాస్వామిక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయడమే నా లక్ష్యం అన్నారు. నేను ఏనాడు పదవుల కోసం ఆరాటపడలేదు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం తపన పడ్డాను అన్నారు. నియంత కెసిఆర్ పాలనను అంతమొందించేందుకు రెండు రోజుల్లో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని ప్రజలు ఆదరించాలని రా ష్ట్ర ప్రజలను కోరారు.